


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 9 జులై 2025

పేజీలు 16


## అథోగతి నుంచి ప్రగతిపథం వైపు ఏపీ నెలవల

- పలు పంచాయతిలలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ
- పెద్ద ఎత్తున పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అథోగతి స్థానం నుంచి ప్రగతి పథకం వైపు దూసుకెళ్తుందని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని తల్వాయిపాడు గ్రామ పంచాయతీ నందు కిలారి గోపి ఆధ్వర్యంలో,పెన్నేపల్లి గ్రామ పంచాయతీ నందు నాయకులు గాలి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో, కానూరు గ్రామ పంచాయతీ నందు ఏంపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో,చావాలి చెక్ పోస్ట్ నందు నేలవల్లి సిద్దులయ్య నాయుడు ఆధ్వర్యంలో,శిరసనంబేడు గ్రామ పంచాయతీ నందు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ

మిగతా 2లో..

## జూలై 10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహణ



- ప్రతి పాఠశాలకు ఒక అధికారి పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

వివరాలు 8లో..











వైఎస్సార్ జయంతి వేడుకలలో ఎంఎల్‌సి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వివరాలు 2లో..







# మౌలిక వసతులతోనే అభివృద్ధి:ఎంఎల్ఏ డా.పాశిం



**గూడూరు, మేజర్ న్యూస్:** మౌలిక వసతుల కల్పనతోనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమౌతుందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం చిల్లకూరు మండలం కడివేడు గ్రామం వద్ద 16.32 కోట్ల వ్యయంతో 132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడివేడు ప్రాంతంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో విద్యుత్ అవసరాలు అందుకనుగుణంగా పెరుగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఇక్కడఅవసరాలను దృష్టిలో ఉంచుకుని 133 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేసినట్లు తెలిపారు అయితే అప్పట్లో ప్రభుత్వం మారడం తిరగి వచ్చిన వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ఈ ప్రాంతంలో పారిశ్రామిన ప్రగతి కుంటుపడగా యజమానులు తీవ్ర ఇబ్బందులు పడినట్లు తెలెఇపారు. అధికారం లోకి తిరిగి వచ్చిన తర్వాత స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆగి పోయి న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి లో కీలకం కానున్న సబ్‌స్టేషన్‌కు శంఖుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, తహసిల్దార్ శ్రీనివారావు, ట్రాన్స్‌కో ఎడి ప్రసాద్, చిల్లకూరు ఎఇ శేషాద్రి, తెలుగుదేశం నాయకులు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, వెదనపర్తి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు, లీలావతి, కీరవాణి, మునిశేఖర్, నాగరాజు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పగడాల శ్రీనివాసులురెడ్డి, తళ్లం ప్రసాద్, మేకల కుమార్‌యాదవ్, జనసేన నాయకులు మనోజ్‌కుమార్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎన్ఎం ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఎన్నిక ఏకగ్రీవం



**చిట్టమూరు మేజర్ న్యూస్:** చిట్టమూరు గణపర్తి మార్కండేయ నాయుడు ఉన్నత పాఠశాల కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. స్కూల్ కమిటీ ఛైర్మన్ గత కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఉప ఎన్నికను నిర్వహించారు. ఛైర్మన్ గా మల్లి విజయ భాస్కర్,వైస్ ఛైర్మన్ ఇన్నమాల మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం సానుభూతిపరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపిన తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వ రావు, ఉపాధ్యాయులు,స్థానికులు పఠాన్ బషీర్ ఖాన్,గువ్వల సురేష్, బెల్లంకొండ రమేష్,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అథోగతి నుంచి ప్రగతిపథం వైపు ఏపీ : నెలవల

మొదటిపేజీ తరువాయి

శాసన సభ్యురాలు నెలవల విజయ్ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, బెనిఫిషియరీల పరిస్థితులు పై అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలు గమనించి,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అభిప్రాయమే మాకు మార్గదర్శమని,ఇంటింటికి వెళ్లి ప్రజల అవసరాలు తెలుసుకోవడమే ప్రజా సేవని,గత ప్రభుత్వ హయాంలో అథోగతికి గురైన సేవా వ్యవస్థను పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్, బిజెపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు పాపాడి రాజా రెడ్డి, పేరం రమేష్ నాయుడు,ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కందమూడి శివ కుమార్, నాయకులు శిరసనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి,యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి, వేలూరు హరి బాబు రెడ్డి,దువ్వూరు రాకేష్ రెడ్డి,నర్రావుల లోకేష్ నాయుడు,మదన్ మోహన్ నాయుడు,అక్కరపల్లి మాధవ్ రెడ్డి, కాండ్ర రమణయ్య, రమేష్ రెడ్డి,యాగని బెన్నీ,పునబాక పోలయ్య,అరూరు సుబ్రహ్మణ్యం,పాలచురు నరేంద్ర యాదవ్,డి.ఎస్ మణి,మురళి, సత్యం రాజు, వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ జయంతి వేడుకలలో ఎంఎల్ఏ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**పులిచెర్ల/పుంగనూరు, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని పులిచెర్ల మండలం కల్లూరులో మాజీ మంత్రి పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారంవైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా విగ్రహానిక ిపూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి బోల్తా పడి వ్యక్తి మృతి



**రామచంద్రపురం మేజర్ న్యూస్** బైక్ అదుపుతప్పి ఒకరు మృతి చెందిన సంఘటన రామచంద్రాపురం మండలంలో చోటు చేసుకుంది పోలీసులు సమాచారం మేరకు చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం పచ్చికాపల్లం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం ఆచ్చారి (50) తమ స్వగ్రామం నుంచి తిరుపతి కి బైక్ పై వెళుతూ గంగిరెడ్డి పల్లి తోక గుట్ట మలుపు వద్ద అదుపు తప్పి పడి స్పృహ కోల్పోయాడు వాహన దారులు గుర్తించి చికిత్స నిమిత్తం తిరుపతి రూయా ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయారు దీంతో స్వగ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పాల ట్యాంకర్ ను ఢీ కొట్టిన కారు..!

## ఇద్దరు మృతి ఒకరికి గాయాలు..



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** పూతలపట్టు నాయుడుపేట జాతీయ హైవే తొండవాడ శ్లోక హై స్కూల్ సమీపంలో పాల ట్యాంకరును ఢీకొట్టిన కారు ప్రమాదం జరిగింది. బుధవారం విజయవాడ నుంచి తిరుమల దర్శనం అనంతరం అరుణాచలం దర్శించుకుని తిరిగి విజయవాడ వెళ్లే క్రమం లో ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు. కారులో ప్రయాణిస్తున్న పద్మావతి (38), జస్వంత్ సాయి (21) మృతి చెందారు. హేమలత (51) తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన స్థలానికి చంద్రగిరి పోలీసులు చేరుకుని 108 ద్వారా తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. మృతులు గాయపడిన వారు విజయవాడ అర్బన్ చిట్టినగర్ పెనుబాక వారి వీధికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. చంద్రగిరి ఇంచార్జ్ సిఐ ఇమ్రాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు ఘర్షణ!



**పుంగనూరు మేజర్ న్యూస్:** రామసముద్రం మండల పరిధిలోని సానిపల్లి సమీపంలో గల ఒక ప్రైవేట్ హేచరీ లో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులు మద్యం మత్తులో గొడవ పడి ఒకరికి తలకు బలమైన తీవ్ర గాయాలు అయ్యాయి ఈ ఘటన మంగళవారం రాత్రి ఎనిమిది గంటల 20 నిమిషాల ప్రాంతంలో జరిగింది వివరాలులోకెళ్తే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బుందరం రావత్ కుమారుడు రాజేంద్ర(37) ను మదనపల్లి మండలం వలసపల్లికి చెందిన రెడ్డప్ప రెడ్డి చినికిపారుతో తలపై వేయడం వల్ల తలకు తీవ్ర గాయమైంది గుర్తించిన స్థానికులు హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పేదల ఆశాజ్యోతి వైయస్సార్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజల అభ్యున్నతకు ఎనలేని కృషి చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని విద్యార్థి సంఘాల నేతలు కొనియాడారు. వైయస్సార్ విద్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఎస్వీ యూనివర్సిటీ ప్రకాశం భవన్ వద్ద పేదల పెన్నిధి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్, బిడివిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ యుగంధర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వైయస్సార్ ఒక్క అడుగు ముందుకు వేస్తే అయన తనయుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి వంద అడుగులు ముందుకు వేసి తండ్రికి తగ్గ తనయుడుగా నిలుచరన్నారు. దేశంలో పారదర్శక పాలన అందించిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక్క వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే అని అయన గుర్తు చేశారు. ఇందులో వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ముని, మహేష్, లిఖిత్, పవన్, మధు, లోహిత్, బోస్, సాయి, వరుణ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సంతదాసుపల్లిలో సుపరిపాలనకు తొలి అడుగు

**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు మండలం సంతదాసుపల్లిలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను అడిగి తెల్సుకున్నారు. అమలు చేస్తున్న పథకాల తీరుతోపాటు త్వరలో ప్రభుత్వం అమలు చేయనున్న పలు పథకాల గురించి నాయకులు కరపత్రాలు అందచేశారు. ఇంకా ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్ఆర్ మైనారిటీల పక్షపాతి

## – నగర పాలక సంస్థ కో ఆప్షన్ నెంబర్ ఆను



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి మైనారిటీల పక్షపాతని నగరపాలక సంస్థ కోఆప్షన్ నెంబర్ ఆను పేర్కొన్నారు. మంగళవారం నగరం లోని స్థానిక గంగనపల్లి సమీపంలో గల నిరాశ్రయుల గృహంలో వైయస్సార్ 76వ జయంతి వేడుకలను వైసిపి చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ విజయానంద రెడ్డి సూచనలతో నగర పాలక సంస్థ కో ఆప్షన్ నెంబర్ ఆను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి నరాశ్రయ వసతి గృహంలో గల వారికి పంచిపెట్టారు. అనంతరం 100 మందికి అన్నదానం చేశారు. ఆను మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల పెన్నిధి అని, మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన మహా నాయకుడని, నిరుపేదలకు విద్య వైద్యం అందుబాటులో ఉండే విధంగా పేద విద్యార్థులకు ఫీజ్ రియంబర్ సిమెంట్, వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా 108 సేవలను అందించారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, వైయస్సార్ ను ఆదర్శంగా తీసుకుంటూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రహమతుల్లా, ఇమ్రాన్, షేర్, మస్తాన్, నౌషాద్, భావాజాన్ నవాజ్, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టులో క్రీడా శిక్షణకు విద్యార్థులు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో క్రీడలు అభివృద్ధి చేయాలని లక్ష్యంతో 6, 8 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు క్రీడలపై శిక్షణ కల్పించనున్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ కార్యాలయంలో ఒలంపియన్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ రజిని, డిఎస్డివో ప్రసన్నకుమార్ శశిధర్, సాంఘిక సంక్షేమ అధికారి విక్రమ్, భారత్‌తో మంగళవారం సమావేశం నిర్వహించారు.



జిల్లాలో క్రీడల అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 6, 8 సంవత్సరాల వయస్సు పిల్లల ప్రతిభను గుర్తించి వారందరిని ఒకే కేంద్రంగా చంద్రగిరిలో ఉంచి వారికి బోర్డింగ్, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు సంకల్పించారు. వీరికి సమగ్రంగా క్రీడలలో శిక్షణ కల్పించాలని నిర్ణయించారు. సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ హాస్టల్లో నుంచి శిక్షణకు పిల్లలను ఆగస్టు మొదటి వారంలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నారు.

## జెమిన్ కొత్తపాలెంలో హార్టికల్చర్ సాగు

**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం గ్రామంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఆ గ్రామ భూస్వామి పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి తనకు ఉన్న నాలుగు ఎకరాలలో కొత్తగా హార్టికల్చర్ సాగులో మామిడి మొక్కలు, వివిధ రకాల పండ్లు మొక్కలు నాటడం జరిగింది. రైతుకు ఉపాధి హామీ పథకం ద్వారా మూడు సంవత్సరాలు వరకు ఉపాధి హామీ పథకం చూసుకుంటుందని ఏపీఓ విజయ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, జమీన్ కొత్తపాలెం మాజీ సర్పంచ్, గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తమ రెడ్డి, ఏపీఓ విజయమ్మ, ఈసీ మల్లికార్జున పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్సార్ జయంతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** దివంగత మాజీ సి యం ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా మంగళవారం వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి వైఎస్ఆర్ వాకాడు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల పాలిట దేవుడని తెలిపారు. వైయస్సార్ జిల్లా అధికార ప్రతినిధి కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా తొలి సంతకం పేదలకు ఉచిత విద్యుత్తు సరఫరా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు, జలయజ్ఞం పేరుతో రాష్ట్రంలోని కోట్లాది రూపాయలతో ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగునీరు, పేదలకు త్రాగునీరు అందించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, సర్పంచ్ సిద్ధారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ నాయుడు, మాజీ ఏఎంసి డైరెక్టర్ వాకాటి జనార్దన్ రెడ్డి, రవి శేఖర్ రెడ్డి, హిమ కుమార్ రెడ్డి, పెంచల్ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, పెళ్లూరు కోటేశ్వర్ రెడ్డి, సుమంత్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైయస్సార్ జయంతి సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు, వైఎస్ఆర్ మండల కన్వీనర్ ఉదయ్ శేఖర్ రెడ్డి వచ్చిన వారందరికీ మామిడి పండ్లు అంద చేశారు.



## పంచాయతీ కార్యదర్శులకు పురోగతిపై శిక్షణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శిలకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వెలుగు సమావేశ మందిరంలో పంచాయతీ పురోగతి సూచిక శిక్షణా కార్యక్రమంను ఎంపీడీఓ చంద్ర మౌళి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2025బి 26 సంవత్సరమునకు గ్రామ పంచాయతీ ప్రణాళిక గురించి తెలియచేయడమైనది.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, డిప్యూటీ ఎంపీడీఓ మధుసూదన్, మేజర్ పంచాయతీ ఈఓ నాగరత్నమ్మ, పంచాయతీ కారదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు బాగున్నాయి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సాధారణ ఆరోగ్య పరీక్షలు. కంటి పరీక్షలు చేయించుకున్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి. ప్రజల్లో ఒక నమ్మకం తీసుకురావాలి అనే సదుద్దేశంతో ముందడుగు వేయడం అభినందనీయం. తాను తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం, నైతిక ధైర్యం పెరిగే అవకాశం ఉంది అని తెలిపారు.



## నింగిని అంటిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతోత్సవాలు

**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కేవీబి.పురంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రజాహితుడు మాజీ ముఖ్యమంత్రి మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని ఆకాశాన్ని అంటే విధంగా నిర్వహించడం జరిగింది. కేవీబీపురంలో గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్సార్ విగ్రహం వద్ద భారీ ఎత్తున జన సంద్రోహంతో, పార్టీ కార్యకర్తలు నడుమున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గవర్నర్ కృష్ణయ్య డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, కటింగ్ చేసి తమ గుండెల్లో ఉన్నట్టు వంటి అభిమానాన్ని చాటుకున్నారు. మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య మాట్లాడుతూ తాము ఎల్లప్పుడూ కార్యకర్తల కు అండగా ఉంటూ అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ కార్యకర్తలు, ముని లక్ష్మీ నందకుమార్, లాలి బాబు యాదవ్ ,సర్పంచ్ గిరి, బాల, మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తాం

**తెదేపా మండల యువత అధ్యక్షులు దువ్వూరు సాయి మౌళి రెడ్డి**



**చిట్టమూరు మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల యువత అధ్యక్షులు దువ్వరు సాయిమౌళి రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మల్లాంలోని పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం, అందరికీ అందుబాటులో తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని కుమ్మరిపాళెం, ముక్కిడిపాళెం, స్థానిక పంచాయితీ పరిధిలోని ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల తెలుగు యువత అధ్యక్షులుగా ఎన్నికైన సాయి మౌళిరెడ్డిని పూలమాలలు, శాలువాలతో సన్మానించి, సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నామన్నారు. అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో పెంచిన 4వేలు పింఛన్, పేదలకు అందుబాటులో అన్న క్యాంటీన్ లను ప్రారంభించి, తల్లికి వందనం ద్వారా ప్రతి బిడ్డకు రూ.13 వేలు నగదును అందజేసి, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీతో పాటు పలు కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్న ఆయన త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి 20 వేలు ఇవ్వనున్నట్లు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. పేదల ప్రభుత్వంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆదేశాలే శిరోధార్యంగా పనిచేస్తున్నామన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో తెలుగుదేశం పార్టీ ఉంటుందన్న ఆయన త్వరలో యువత సమస్యలు, పార్టీ పటిష్టతకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కూడా చెప్పారు.

## చిన్నసన్నకారు రైతుల అభివృద్ధే తెదేపా లక్ష్యం

**గణపర్తి కిషోర్ నాయుడు**



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిన్న,సన్నకారు రైతుల అభివృద్ధే లక్ష్యంగా సంప్రదాయ పంటలకు బదులు ఉద్యాన పంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు తెలిపారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వివిధ రకాల పండ్ల, పూల తోటల విస్తీర్ణం పెంచేందుకు రాయితీ వర్తింపజేస్తోందన్నారు. మొక్కల కొనుగోలు దగ్గర నుంచి ఫలసాయం అందే వరకు వివిధ దశల్లో అయ్యే ఖర్చులను ఉపాధి హామీ కింద చెల్లిస్తోందన్న ఆయన అయిదు ఎకరాల లోపు నీటి వసతి కలిగిన భూమి ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని అరవపాలెంలో మంగళవారం రోజా మొక్కలను నాటి లాంచనంగా ప్రారంభించారు. అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఏపీవో షీలు, ఈసీ శరత్, క్షేత్రస్థాయి సహాయకులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

**Sri Venkateswara University : Tirupati**
**e - Procurement Short Tender Notice**
Tender No.27 / UEO - HD / SVU / TPT / 2025-26, Dt: 07-07-2025.
For details log on to
https://www.tender.apeprocurement.gov.in
and Tender Schedule Download
Ending and Bid Submission closing
Date:15-07-2025 at 09.30 A.M & 10.30 A.M.
from Nit No. 217 to 221
Sd/- M. Bhupathi Naidu
Registrar, S.V. University, Tirupati

**సుళ్ళూరుపేట మున్సిపాలిటీ**
**"ఇ" ప్రొక్యుర్‌మెంట్ టెండర్ నోటీసు**
ROC No: 398/2024/E1 తేది: 08.07.2025
సుళ్ళూరు పేట పురపాలక సంఘం నందు 15వ ఆర్థిక సంఘం నిధులతో 2 పనులకు మరియు మునిసిపల్ సాధారణ నిధులతో 3 పనులకు వెరసి 5 పనులకు ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరు దారులు ఇ-మార్కెట్ ప్లేస్, అనగా www.apeprocurement.gov.in నుండి టెండరు షెడ్యూలన్ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు తదుపరి వివరాలు పొందవచ్చును. టెండర్ల స్వీకరణకు మొదలు తేది: 09-07-2025. టెంటర్లు వేయుటకు చివరి తేది: 15-07-2025
మున్సిపల్ కమీషన్
సూళ్ళూరుపేట పురపాలక సంఘము.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో కుప్పం మున్సిపాలిటీ 161, 162 బూత్ ల పరిధిలో ప్రభుత్వ విప్, తూర్పు రాయలసీమ పట్టభద్ర ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్, కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్ డా.కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.ఇంటింటికీ వెళ్లి, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని ఆరా తీశారు. రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను వార్డు ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, మాజీ ఎంపీపి డాక్టర్ వెంకటేష్, తిరుమగళ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, వెంకటరమణ నాను, యశోదమ్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలన ఒక్క కూటమి ప్రభుత్వంతో సాధ్యం : ఎమ్మెల్యే గురజాల

**గుడిపాల, మేజర్ న్యూస్:** సుపరిపాలన ఒక చంద్రబాబు నాయుడుకే సాధ్యమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుడిపాల మండలంలోని కమ్మాతిమ్మాపల్లి, కుప్పిగానిపల్లి, కృష్ణజమ్మాపురం, వసంతాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిందన్నారు.వ్యవస్థలను స్వలాభం కోసం వాడుకొని ప్రజలను, అభివృద్ధిని గాలికి వదిలేసారన్నారు. వైకాపా హయాంలో జరిగిన నష్టాన్ని పూడుస్తూ వ్యవస్థలను తిరిగి గాడిలో పెడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకొస్తున్నారని, మొదటి ఏడాదిలోనే దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వద్దకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. పానాటూరులో ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయిన పాఠశాలను సందర్శించారు. హార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన శుద్ధ నీటి ప్లాంట్ ని ప్రారంభించారు. కమ్మాతిమ్మాపల్లి పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకాన్ని ప్రారంభించారు. కుప్పిగానిపల్లిలో గోకులం షెడ్డును ప్రారంభించి రైతులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను చాలా వరకు మొదటి సంవత్సరంలోనే పూర్తి చేసినట్లు వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు,టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్బానాయుడు, మాజీ జెడ్పిటిసి సుమతి, అనిల్ కుమార్, బాలాజీ నాయుడు, బాల, జయదేవ నాయుడు, కూటమి నాయకులులతో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సుపరిపాలన ... తొలి అడుగులో కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీకి బ్రహ్మరథం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజిక వర్గంలో సుపరి పాలన లో తొలి అడుగుల ఇంటి ఇంటికి తెలుగు దేశం ఈ నెల 2 వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తొలి అడుగు కార్యక్రమానికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డెక్టర్ నెలవల విజయశ్రీ, తండ్రి మాజీ పార్లమెంట్, శాశన, తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జీ నెలవల సుబ్రమణ్యం, ఏ గ్రామానికి పోయిన పల్లె ప్రజలు బ్రహ్మరథం పడుతూ పూల బాటల మీద నడిపిస్తూ మంగళ వాయిద్వాల తో ఘన స్వాగతం పలుకు తున్నారు. ఈమెకు తండ్రి అందరికి సుపర సితుడు కావడం అంతే కాకుండ చెప్పిన మాటకు



కట్టుబడి చెప్పిన పని నెరవేర్చి ప్రజలు మన్ననలు పొందిన వ్యక్తిగా నియోజక వర్గం లో ఆయన పేరు తెలియని వారు ఉండక పోవడం విశేషం దీంతో తండి ఆశయాలతో నియోజక వర్గంలో ఆమె చిరు నవ్వుతో ప్రజలను పలుకరిస్తూ వారి సమస్యలను వింటూ వారి సమస్య ల పరిస్కరిస్తూ ఉండడం ఆమె నైజం దీంతో ఆమె ఎక్కడ అడుగు పెట్టిన అక్కడ ప్రజలు ఆప్యాయంగా ప్రేమతో ఆమెకు హారతులు ఇస్తూ ఆమెను సంతోష పరస్తు న్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఏ కార్యక్రమం చేపట్టిన ప్రతిపక్షం నుంచి చూద్దాం అన్న వ్యతిరేకం కనబడటం లేదు.వీటిన్నటికి ఆమె తండ్రి మీద ఉన్న నమ్మకం.దీంతో తండ్రి, కూతురు. ఇంటి ఇంటికి వెళ్లి ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమము పై ప్రజలకు తెలియ చేస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ముందుకు సాగు తున్నారు.అయితే వీరికి ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు పెరుగుతు న్నాయి. ఇది ఓర్వలేని అధికార పక్షంలో ప్రతి పక్షం లా కొంత మంది వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో కూడా అంతా మేమె అంటూ మా ఊరికి, మా. వాడికి మేమె ఎమ్మెల్యే లము అంటూ మంది క్రింది స్థాయి నాయుకులు చెట్టు పేరు చెప్పి పబ్బం గడుపు కొంటూ న్నారు. ఇక నైనా ఈ లాంటి వారిని గుర్తించి వారిని హెచ్చరించాలని నియోజిక ప్రజలు ఎక్కడ చూసిన గుస. గుసలు వినిపిస్తున్నాయి.

## సుపరిపాలనలో -తొలి అడుగులి ఇంటింటికి : ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ కాకవేడు మునిసిపల్ వార్డు నందు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలనలో -తొలి అడుగులి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటికి వెళ్లి ఏడాది పాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించిన భాను ప్రకాష్.



## ఆంధ్రప్రదేశ్ ఉద్యోగస్తుల అసోసియేషన్ సంఘ కార్యదర్శిగా దేవానంద

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఉద్యోగస్తుల అసోసియేషన్ సంఘ కార్య నిర్వహణ కార్యదర్శిగా చౌడేపల్లి కి చెందిన రేగంటి దేవానంద నియమితులయ్యారు. ఈమెరకు రాష్ట్ర అధ్యక్షుడు ధర్మయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు దేవానంద్ తెలిపారు. రాష్ట్ర, జిల్లా, మండల కేంద్రాల్లో ఎస్సీ ఉద్యోగస్తులు పడుతున్న అవస్థలను సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వారి సమస్యలను ఆయా కార్యాలయంలో ఉన్నతాధికారులతో సంప్రదించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రేగంటి దేవానంద్ తెలిపారు. ఏవైనా ఇబ్బందులు, సమస్య లు ఉంటే నేరుగా 9494066006 నెంబర్కు తెలియజేయాలని ఆయన కోరారు.





## టీచింగ్ అసిస్టెంట్స్‌కు న్యాయం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న టీచింగ్ అసిస్టెంట్స్ అన్యాయం చేయొద్దని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వీసీ అప్పారావుకు కలసి వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధిలో రెగ్యులర్ అధ్యాపకుల పాత్రతో సమానంగా టీచింగ్ అసిస్టెంట్ల పాత్ర ఉందన్నారు. రాష్ట్రంలో 2007 తర్వాత శాశ్వత అధ్యాపక నియామకాలు జరగలేదని, వర్సిటీలో అప్పటి నుంచి సుమారు 5 నుంచి 20ఏళ్లుగా తాత్కాలిక అధ్యాపకులు పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని వారిని తొలగిస్తే కుటుంబాలు రోడ్డుపాలు అవుతాయని ఆవేధన వ్యక్తం చేశారు. పలు కోర్సులలో అడ్మిషన్ల సంఖ్య తక్కువగా ఉన్నదనే నెపంతో ప్రస్తుతం పనిచేస్తున్న అధ్యాపకులను తొలగించాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి కొత్త విధానాలు తీసుకొని వచ్చి ప్రభుత్వ విద్యాసంస్థల వినాశనానికి పాటుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఏ మాత్రం చిత్తశుద్ధి వున్న టీచింగ్ అసిస్టెంట్లను బలి చేయకుండా అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఎస్వీయూ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, బీడీవీఎస్ అధ్యక్షులు యుగంధర్, పీడీఎస్ యు జిల్లా సెక్రటెరీ లోకేష్, ఏపీ విద్యార్థి హక్కుల సంఘం కార్యదర్శి మునుస్వామి, విద్యార్థి నాయకులు మహేష్, పవన్, లిఖిత్, హేమ ఉన్నారు.

## జాతీయ సమ్మెకు విద్యార్థి సంఘాల సంపూర్ణ మద్దతు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ కష్ట జీవులకు కష్టాన్ని దోపిడీ చేస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలును ప్రతిఘటించాలని విద్యార్థి సంఘాలు నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎస్వీయూ ప్రకాశం భవన్ ఎదుట విద్యార్థి సంఘాలు కార్మిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. వారు మాట్లాడుతూ కార్మికుల పని గంటలు పెంచడం అంటే శ్రామికుడు జీవించే హక్కుపై దాడి చేయడమేనని మండిపడ్డారు. శ్రామికులకు వ్యతిరేఖంగా లేబర్ కొడ్స్ తీసుకొచ్చి కార్పొరేట్లకు శ్రమను మోదీ సర్కార్ అమ్ముకునే పరిస్థితికి తేవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అక్బర్, రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి చిన్న, పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి లోకేష్, ఎన్ఎస్యూఐ నాయకులు శివ బాలాజీ, జీజేఎస్ నాయకులు మహేంద్ర నాయక్, జీఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్ నాయక్, జేబీఎస్యూ నాయకులు భార్గవ్ సాయి, ఓబీసీ విద్యార్థి నాయకుడు తిరుమలేష్, ఎన్ఎల్ఎస్ఏ నాయకులు యోగి, ఎస్ఎఫ్ఐ ఊఐ నగర కార్యదర్శి తేజ, శివ, ఏఐఎస్ఎఫ్ హరి కృష్ణ పాల్గొన్నారు.



జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయ స్థాపనపై

# ఎంపీ గురుమూర్తి లేఖకు కేంద్రం స్పందన



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటు కోసం జవహర్ నవోదయ విద్యాలయాల వ్యవహారాలను పర్యవేక్షించే నవోదయ విద్యాలయ సమితితో జరిగిన సంప్రదింపుల నేపథ్యంలో తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం స్పందించింది. నవోదయ విద్యాలయ పథకం ప్రకారం దేశంలోని ప్రతి జిల్లాలో ఒక్కో జవహర్ నవోదయ విద్యాలయాన్ని స్థాపించాలన్న ఉద్దేశం ఉందని తెలియజేసింది. ప్రస్తుతానికి తిరుపతి పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన రెండు జిల్లాలలో ఒకటైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 1986-87 నుండే జవహర్ నవోదయ విద్యాలయం కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. అయితే, ఇటీవలగా 2022 ఏప్రిల్ 3న కొత్తగా ఏర్పాటు చేయబడిన తిరుపతి జిల్లాలో ఇప్పటికీ నవోదయ విద్యాలయం లేదని తెలిపారు. నవోదయ విద్యాలయాల స్థాపన ఒక నిరంతర ప్రక్రియ అని ఇందుకోసం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం తగిన స్థలాన్ని ఉచితంగా కేటాయించాలని పేర్కొన్నారు. అలాగే నూతన పాఠశాల భవన నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనాన్ని ఉచితంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. అయితే, కొత్త నవోదయ విద్యాలయాల ఆమోదం, ప్రారంభం పూర్తిగా నిధుల లభ్యత మరియు అధికారుల ఆమోదంపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన, ఇంకా జవహర్ నవోదయ విద్యాలయం లేని జిల్లాల్లో విద్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం పరిశీలన జరిపే సందర్భంలో తిరుపతి జిల్లాలో కూడా ఆయా ప్రమాణాలకు అనుగుణంగా పరిగణనలోకి తీసుకోబడుతుందని కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన జిల్లాలలో జవహర్ నవోదయ విద్యాలయల స్థాపన కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఇందుకు అవసరమైన భూ కేటాయింపులు జరపాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు.

## మండలంలో పాఠశాలలను పునరుద్ధరించాలని విద్యాశాఖ మంత్రికి వినతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలను పునరుద్ధరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు జనసేన నియోజకవర్గ బాధ్యులు మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ తిరుపతి విమానాశ్రయంలో కలిసి వినతి పత్రాలు చేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వెదురు కుప్పం మండలంలో యనమల మంద గ్రామంలో గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎంపీపీ స్కూల్ ను యధావిధిగా కొనసాగిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అభివృద్ధి చేయాలని, కార్వేటి నగరం మండలంలో గుండ్ల కొటారువేడు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను, యధావిధిగా కొనసాగించాలని. మండలంలో రాజులు కండ్రిక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను, మోడల్ ప్రైమరీ స్కూల్ గా ఏర్పాటు చేయాలని, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 28 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని, ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ పాల్గొన్నారు.




## రైతులను ఇబ్బంది పెట్టడానికే రేపటి జగన్ యాత్ర : ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం జగన్మోహన్ రెడ్డి బంగారుపాళ్యంకి రేపు ఎందుకు వస్తున్నారు ముందుగా చెప్తే బాగుంటుందని నగరి నియోజకవర్గం ఎమ్మెల్యే భాను ప్రకాష్ ఎద్దేవ చేశారు గత ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ పార్టీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి మామిడి రైతులకు ఏమి చేశారని అడిగారు ఇది రాజకీయ లబ్ధి కోసమే ఈ యాత్రని తెలిపారు. .రైతులను ఇబ్బంది పెట్టడానికే రేపటి జగన్ యాత్ర.. అని ధ్వజం ఎత్తారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రూ. 300 కోట్లు మామిడి రైతుల కోసం ఖర్చు చేస్తున్నారు. రైతులకు బాసటగా ఉన్నారని. పక్కనున్న రాష్ట్రంలో మామిడి రైతులు కు ఇంతవరకు బాసటగా లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

## చదువుకి దూరం అవుతున్న విద్యార్థులు

**- పాఠశాల విలీనం విధానాన్ని విరమించుకోవాలి మండల విద్యాశాఖ అధికారికి విద్యార్థుల తల్లిదండ్రులు అర్జీ అందజేత**




**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో తలపెట్టిన రేషన్ లైజేషన్ విధానాన్ని అమలు చేయడం విరమించుకోవాలని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్యకు తన కార్యాలయంలో అర్జీని అందజేశారు. వివరాల మేరకు మండల పరిధిలోని టపాఇండ్లు వద్ద ఉన్న ముత్తరాశి పాలెం లోని ప్రాథమిక పాఠశాలను తల్లంపాడు ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడం జరిగింది. మత్తరాశి పాలెం వద్ద ఉన్న పాఠశాలలోని 3,4,5, తరగతులు చదువుతున్న విద్యార్థులు సుమారు 30 మంది ఉన్నారు. వీరిని 2 కిలోమీటర్ దూరంలో ఉన్న తల్లంపాడు ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడం వల్ల ఈ విద్యార్థులు అక్కడికి పోలేక విద్యకు దూరమవుతున్నారు. తల్లంపాడు పాఠశాలకు వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు దూరంలో ఒక కిలోమీటర్ దూరం హైవే జాతీయ రహదారిపై పోవలసి ఉంది. విద్యార్థులు జాతీయ రహదారిపై వెళ్తుంటే వాహనాల ప్రమాదం పొంచి ఉంటుందని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. అడ్డదారిన పోవాలంటే వర్షాకాలంలో అసలు పోలేము కాబట్టి అధికారులు ప్రజాప్రతినిధులు పరిశీలించి పాఠశాల విలీనం రద్దు చేయకపోతే విద్యార్థులు చదువుకు దూరం అవుతారు అంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయంపై ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ మండల స్థాయిలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాఠశాల విలీనంపై జరుగుతున్న సమస్యల గురించి మా కందించిన అర్జీలు అన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నాము. వీటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న జిల్లా అధికారిదే, మీరిచ్చిన అర్జీని జిల్లా అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో నిరక్షరాశులు అప్పట్లో మాదిరిగా యధావిధిగా ఉంటారని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

## మొక్కలే మానవ మనుగడకు మూలం : కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**- జిల్లా - ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోహణ-2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం, కుప్పం బాదూరు,మానవ మనుగడకు మొక్కలే మూలాధారమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండలం, కుప్పంబాదురు సమీపంలోని ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోహణ ౨2025 కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురూజీతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ రోజున ప్రాణాయోగ ఆశ్రమం చూస్తే ఎంతో ఆహ్లాదకరంగా ప్రశాంతమైన వాతావరణం కలిగి ఉందని తెలిపారు. ఇటువంటి ప్రదేశానికి వస్తే రోజువారి దైనందిత జీవితంలో ఉన్నటువంటి ఒత్తిడి నుంచి బయటపడవచ్చు అని తెలిపారు. ఈ ప్రాణయోగ ఆశ్రమాన్ని నూతన టెక్నాలజీతో నిర్మించడం కారణంగా ఇక్కడి వాతావరణం లో కార్బన్ శాతం తగ్గించబడి ఆక్సిజన్ లెవెల్ ఎక్కువగా ఉన్నదని తెలిపారు. అడవులు నాశనమైన ప్రదేశాలలో మళ్లీ చెట్లు నాటి పకృతినీ పునః స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అడవులలో మొక్కల పెంపకానికి ముందు కొచ్చిన ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురూజీకి అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించడం కోసం కృషి చేస్తే పర్యావరణ పరిరక్షణ, సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునన్నారు. అనంతరం ప్రాణ యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో వేప, మర్రి చెట్లు నాటారు. ఆశ్రమం పక్కన ఉన్న ఫారెస్ట్ భూమిలో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం 300 మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడం హర్షనీయమన్నారు. ఆశ్రమ నిర్వాహకులు తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వేలాది మందికి యోగ, ధ్యానం, ఆధ్యాత్మిక దైవచింతనలపై చక్కటి అవగాహన కల్పించడం సంతోషమన్నారు.ఈ రోజు ఈ అద్భుతమైన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అని ఇది నాకు మంచి అనుభూతిని కలిగిస్తుంది అని తెలిపారు. ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి మాట్లాడుతూ.. వృక్షాన్ని నాటడం అనేది భవిష్యత్తును నాటడమే అని అన్నారు. ఆధ్యాత్మిక చైతన్యంతో నాటినప్పుడు అది ఆధ్యాత్మిక కార్యంగా మారుతుందనీ, దీనివలన భూమికే కాదు జీవాత్మకు మహోన్నతమైన ఉపయోగం కాగలదని తెలిపారు. వృక్షారోహణ 2025 అనేటువంటి కార్యక్రమం పకృతి పరిరక్షణతో పాటు ఆధ్యాత్మికతను సమాజంలో బలపరిచేలా శుభారంభం కానున్నదని అన్నారు.అనంతరం ప్రాణ యోగ ఆశ్రమంలో పరిశుభ్రత పచ్చదనాన్ని భక్తుల వసతి భవనాలు, గోశాలలను పరిశీలించారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను దుస్సాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ వృక్షరోహణ కార్యక్రమానికి తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, ఐఆర్ఎస్ అధికారిణి పాయల్ గుప్తా, డాక్టర్ సత్యనారాయణరాజు, ఎంపీడీవో ఇందిరమ్మ, డిప్యూటీ తహసిల్దార్ అన్వర్ భాష, ఏపీవో సుజాత, వ్యవసాయ శాఖ అధికారిణి మమత, వీఆర్వో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం యూనిట్ నెంబర్ 13 లో ప్రజలతో మమేకమై ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెమళ్ళూరు బుజ్జి మాట్లాడుతూ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా యూనిట్ పరిధిలో ఇంటింటికి వెళ్లి వెళ్ళి కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 4000 రూపాయలు. చదువుతున్న పిల్లలు ఎంతమంది వున్నా ప్రతి ఒక్కరికీ 13000. పాఠశాలలు మైంటనెన్ కి 2000 ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నా క్యాంటిన్ పునరుద్ధరణ, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ విద్యుత్, లోటు బడ్జెట్ వున్నా పరుగులు పెట్టిస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించి సుపరిపాలనలో తొలిఅడుగు కరపత్రాలను పంచిపెట్టడం జరిగింది. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గెలిచిన తొలి ఏడాదిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాలువలు పూడికతీత, బిసి,ఎస్సీ ఎస్టీ హాస్టల్ లు మరమ్మత్తులు చేయించడం, శాంతిభద్రతలు అదుపులో ఉంచడం, ప్రభుత్వ ప్రైవేట్ భూములు కబ్జా కాకుండా కాపాడడం, గుంతలు లేని రోడ్లు, ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడం, ముఖ్యంగా పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందరికి అందేలా చర్యలు చేపట్టడం ఇలా అనేక కార్యక్రమాలతో ప్రజలకు నిత్యం అందుబాటులో వున్నారని కావున ఇది మంచి ప్రభుత్వ మని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి లు మెదూరు శివకుమార్, చెంబేటి బాలయ్య లు, వార్డు అధ్యక్షులు పూల శేఖర్, వార్డు సెక్రటరీ పసుపులేటి శంకరయ్య, సులేమాన్,వాసు, మునిబాబు, కోటాచారి తదితరులు పాల్గొన్నారు.



## కుప్పం రైల్వే సమస్యలపై వినతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం రైల్వే సమస్యల పై బెంగళూరు డివిజన్ సౌత్ వెస్ట్రన్ రైల్వే మేనేజర్ చైతన్య కృష్ణను బిజెపి నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా బెంగళూరు నుండి కుప్పం మీదుగా విజయవాడకు వందే భారత్ రైలుతో పాటు కుప్పం నుండి బెంగళూరుకు పుష్పుల్ రైలు అదనపు ట్రిప్ పొడిగించాలని వినతి పత్రాన్ని అందించినట్లు బిజెపి కుప్పం ఇంచార్జ్ తులసీనాథ్, వడివేలు, శ్రీధర్ తెలిపారు. బెంగళూరు నుండి కుప్పం మీదుగా చెన్నైకి రాకపోకలు సాగిస్తున్న వందే భారత్ రైలుకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వాలని, బెంగళూరు విశాఖపట్నం వీక్లీ ఎక్స్ప్రెస్ రైలును డైలీ నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతి రాజధాని కి వెళ్లేందుకు వీలుగా వందే భారత రైలు విజయవాడ వరకు నడపాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తులసి నాథ్ తెలిపారు.

## పండ్ల పూల తోటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం



**కుప్పం,మేజర్ న్యూస్:** పూలు,పండ్ల తోటల సాగుకు ముందుకొచ్చే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ప్రోత్సహిస్తుందని మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. కుప్పం మండలం పరిధిలో పండ్లు,పూలతోటలు సాగుకు 214 మంది రైతులకు గాను 2 కోట్ల 79 లక్షలు ను ప్రభుత్వం కేటాయించింధని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని ప్రేమ్ కుమార్ తెలిపారు. పండ్లు,పూలతోటల పెంపకంలో బాగంగా గోనుగూరు రైతు బయ్యప్పకు 1ఎకరా 75 సెంట్లు లో 105 కొబ్బరి మొక్కలు పెంపుకు గాను ప్రభుత్వం లక్షా 75వేలు కేటాయించడంతో ఆ రైతు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రైతు పొలంలో కొబ్బరి మొక్కలు నాటి, రైతు సి.బయ్యప్పను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు అడిషనల్ పిడి మల్లికార్జున, ఇఓ ఆర్డి రమ్య,ఏపిఒ హరి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ లు, నాయకులు శ్రీనివాసులు, మహేంద్ర,శరవణ, సంతోష్, పార్థసారథి, రమేష్, కార్తిక్, అశోక్,శరవణ, వెడి, మణి, పవన్, బాబు, వెంకటరమణ, బాలాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా తౌహీర్ ఖాన్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ చెందిన కీర్తిశేషులు మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు పి సుభాన్ ఖాన్ మనవడు హమీద్ ఖాన్ కుమారుడు పి తౌహీర్ ఖాన్ ను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమితులైన , ఈ పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్న వయసులో ఇటువంటి పదవి రావడం హర్షనీయమని ముస్లింల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. ఆలయంలో దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## ప్రతి ఒక్కరూ పండ్ల మొక్కలను నాటాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ పండ్ల మొక్కలను నాటి ఆర్థిక భరోసాను పెంపొందించుకోవాలని క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి అన్నారు. మంగళవారం మండలంలోని మొండి వెంగనపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ముని రత్నం, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, టిడిపి నాయకులు లక్ష్మీ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## భారత హరిత విప్లవ పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్.విశ్వనాథన్

### –సిపిసిఆర్ఐ మాజీ డైరెక్టర్ వి.రాజగోపాల్




తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: భారత హరిత విప్లవ పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్.స్వామినాథన్ అని కాసర్గోడ్ లోని"సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్" (సిపి సిఆర్ఐ) మాజీ డైరెక్టర్ డాక్టర్ వి.రాజగోపాల్ అభిప్రాయపడ్డారు. మంగళవారం ఎమ్మెస్.స్వామినాథన్ శతజయంతి వేడుకలు స్థానిక ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం (రీజనల్ సైన్స్ సెంటర్) నందు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస నెహ్రూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రాజగోపాల్ "ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ జీవితం మరియు రచనలు"అన్న అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. వ్యవసాయ శాస్త్రం అలాగే గ్రామీణాభివృద్ధి రంగంలో దివంగత ప్రొఫెసర్ ఎమ్మెస్ స్వామినాథన్ జీవిత ప్రయాణం విప్లవాత్మక పరిశోధనలు అలాగే శాశ్వత వారసత్వం గురించి వివరించారు. హెరిటేజ్ విప్లవంలో ప్రొఫెసర్ స్వామినాథన్ మార్గదర్శక పాత్ర స్థిరమైన వ్యవసాయం కోసం ఆయన దృక్పథం మరియు ఆకలి, పేదరికం నిర్మించడంలో ఆయన నిబద్ధత ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాల నుంచి భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. వీరికి ఎంఎస్.స్వామినాథన్ అండ్ ఇండియన్ గ్రీన్ రెవల్యూషన్ చుట్టూ ఉన్న ఇతివృత్తంతో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అలాగే యువతతో వ్యవసాయ ఆవిష్కరణలు, పర్యావరణ నిర్వహణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా భారతీయ హరిత విప్లవం, వ్యవసాయం అనే పేరుతో ఓపెన్ హౌస్ క్విజ్ పోటీలు కూడా నిర్వహించారు. అనంతరం పెయింటింగ్, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బి ఎం ఎస్ క్లబ్ ఆవరణములోమంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నోబెల్ పుంగనూరు లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరం నకు ముఖ్య అతిథులు గా మదనపల్లి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ గౌతమ్ రెడ్డి మదనపల్లి లయన్స్ జోన్ చైర్మన్ అప్పినపల్లి భాస్కరాచారి డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్ చైర్మన్ వరదారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించిందన్నారు. మదనపల్లి కంటి వైద్య నిపుణులు సుమారు 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 37 మందిని కంటి ఆపరేషన్ లకు ఎంపిక చేశారన్నారు. అనంతరం డయాలసిస్ సెంటర్ నందు రోగులకు అందిస్తున్న వసతులు చికిత్సల గూర్చి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.బాల సుబ్రహ్మణ్యం సెక్రెటరీ రఘుపతి ట్రజరర్ కేశవరెడ్డి లయన్స్ డైరెక్టర్స్ త్రిమూర్తి రెడ్డి మహేందర్ రెడ్డి మెంబెర్ షిప్ చైర్మన్ అమరావతి సురేష్ మీడియా ఛైర్ పర్సన్ సతీష్ కుమార్ రాజు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ద్వారా పండ్ల మొక్కల పెంపకం

**పెద్దపంజాణి ,మేజర్‌న్యూస్:** మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా విరివిగా పండ్ల మొక్కల పెంపకం చేపడుతున్నట్లు డిప్యూటీ ఎంపీడీఓ శారదా దేవి తెలిపారు. వీరపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజురైన కొబ్బరి మొక్కలు పెంపకం పనికి సంబంధించి స్థానిక సర్పంచ్ పార్వతమ్మ మరియు ఎంపీటీసీ సుబ్రహ్మణ్యంతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపంజాణి మండలంలో మొత్తం 62 మంది రైతులకు సంబందించి 108 ఎకరాలు వివిధ పండ్ల మొక్కలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. అందులో భాగంగా 34 మంది రైతుల పొలాల్లో 57 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగిందని మిగిలిన వారు కూడా ఈ నెలాఖరు లోగా పూర్తి చెయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మురుగేషన్, జె ఈ సుబ్రహ్మణ్యం, టి ఏ లు సత్యనారాయణ, జయచంద్ర, ఎఫ్ ఏ లు జయప్రద భార్గవి, నాయకులుఆదినారాయణ, హరినాథ్, మనోహర్, గంగిరెడ్డి,మల్లికార్జున,రమణ,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పథకంలో పండ్ల తోటలు సాగు చేపట్టండి



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకుని రైతులు లాభాలు పొందాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం పొదిలి మండలంలోని పెద్ద పరియ గ్రామంలో ఏపీ ఓ చిన్నయ్య ఆధ్వర్యంలో రైతు తేరువై.గురునాథ్ పొలాల్లోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీ ఉపాధి హామీ పథకం పండ్ల తోటల పెంపకంలో భాగంగా గురునాథ్ రైతు పొలంలో నిమ్మ మొక్కలను నాటే పనులను ఎంపీడీవో విజయలక్ష్మి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. పండ్ల తోటల సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. పండ్ల తోటల సాగుతోపాటు కూరగాయాలు, మినుము, పెసర వంటి అంతర పంటలను సాగుచేసుకుని అదనపు ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. వాతావరణం సమతుల్యత, ఆహ్లాదకర పరిసరాలను నెలకొల్పడంలో మొక్కల పెంపకం ప్రధాన భూమిక వహిస్తుందన్నారు. రైతుల ఆదాయం పెంచేందుకు పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ గోవింద సుధా,తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, కొండూరు సుబ్రమణ్యం రాజు, గోవింద పోలయ్య,తేరువై.గురునాథ్, సురేష్, కూమార్, వెంకటయ్య, రామ చంద్రయ్య,అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నగరిలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**నగరి, మేజర్ న్యూస్:** నగరి పట్టణంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని వైఎస్సార్సిపి నాయకులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్కే రోజా సోదరులు, వైఎస్సార్సిపి నాయకులు వై. రాంప్రసాద్ రెడ్డి పాల్గొని కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి "లిజోహార్ వైయస్ఆర్‌లి" అంటూ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరిపారు. అదే వేళ, డాక్టర్ వైయస్ఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 250 మంది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత నగరి వైఎస్సార్సిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువత, నాయకులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో నగరి నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

## ఆగస్టు15న ఎస్వీయూలో మహిళ హాస్టల్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పూర్వ విద్యార్థుల సహకారాలతో ఇంజనీరింగ్ చదువుతున్న మహిళా విద్యార్థినులకు వర్సిటీలో నిర్మిస్తున్న హాస్టల్ భవనాన్ని ఆగస్టు 15వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ మేరకు మంగళవారం ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడును కలిసి విసి ఛాంబర్ లో ఆహ్వాన ప్రతికలను ఆవిష్కరించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయంతో వర్సిటీలో ఇంజనీరింగ్ విద్యార్థినులకు నిర్మిస్తున్న వసతి భవనం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రూ.16కోట్ల వ్యయంతో 500మంది విద్యార్థినులకు ఆధునిక వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఆగష్టు 15న ప్రారంభం కానున్న హాస్టల్ భవనానికి శ్రీపద్మావతి మహిళా హాస్టల్ అనే నామకరణం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పూర్వ విద్యార్థుల కమిటీ నుంచి ప్రొఫెసర్ దామోదర్ రెడ్డి, ప్రొఫెసర్ కేఎం భాను, ఆచార్య హేమ పాల్గొన్నారు.

## వైసిపి సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా మదన్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీడియా జిల్లా కార్యదర్శిగా గంగాధర నెల్లూరుకు చెందిన మదన్‌ను ఆ పార్టీ అధిష్టానం నియమించినట్లు మండల వైసీపీ కన్వీనర్ వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధర నెల్లూరు గ్రామానికి చెందిన మదన్ వైసిపి పార్టీకి అనేక సేవలు అందించడంతో పాటు పార్టీ గెలుపుకు కృషి చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన మదన్ వైసిపికి విశ్వాసపాత్రుడుగా ఉండాలని ఉద్దేశంతో ఈ పదవిని అప్పగించినట్లు ఆయన వివరించారు. ఈ పదవి రావడానికి కృషి చేసిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి, మాజీ రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డిలకు కృతజ్ఞత తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షులుకి సుస్వాగతం పలికిన కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ తెలంగాణా రాష్ట్ర నూతన అధ్యక్షులు నరపరాజు రామచంద్ర రావుని బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి కలసి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శ్రీవారి ఆశీస్సులు కోసం తిరుమల దర్శనానికి వచ్చిన ఆయనకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కలంకారి దుశ్శాలువులతో సత్కరించి, ఘనంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి వర ప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్, బిజెపి జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, డాక్టరు నరేష్, మండల అధ్యక్షులు బాగీర్తి వెంకటేష్, ప్రేమ్ రెడ్డి, నాగరాజు, గోవర్ధన్, గిరిధర్ సాయి, దట్టం బాలు, హరి, నానీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు

**కుప్పం, మేజర్‌న్యూస్:** పరమ సముద్రం రోడ్డులోని బలిజ సంఘంకు కేటాయించిన 2:46 సెంట్ల స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణానికి 30 లక్షల రూపాయలు కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ కేటాయించినట్లు బలిజ సంఘం నాయకులు పేర్కొన్నారు. బలిజ సంఘం నేతల ఆహ్వానం మేరకు మంగళవారం స్థలాన్ని పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తానని చెప్పారు. తొలివిడతగా ప్రహరీ గోడ నిర్మాణానికి 30 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించారు.దీనికి బలిజ సంఘం నాయకులు కడా ప్రాజెక్టు డైరెక్టర్ కు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు.కడ ప్రాజెక్టు డైరెక్టర్, ఎమ్మెల్సీ సహకారంతో నిధులు రావడం పట్ల వారిద్దరికీ బలిజ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, బలిజ సంఘం నాయకులు గోపీనాథ్ , ఆర్ ఆర్ రవి, మంజునాథ్, ఉమాపతి నాయుడు, సత్యేంద్ర శేఖర్,సోము శేఖర్, రూరల్ బలిజ సంఘం అధ్యక్షులు డీలర్ వెంకటేష్, డి కె పల్లి మణి, రాజేంద్ర , పవన్ మహేష్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



## కుప్పంలో ఘనంగా వైఎస్ఆర్ 76 వ జయంతి వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను కుప్పం పట్టణంలో మంగళవారం వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కుప్పం ఇంచార్జి భరత్, హఫీజ్ , మండల కన్వీనర్ మురుగేష్ పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. వైయస్సార్ ప్రజాసేవ చేసిన తీరు అద్భుతమని తామంతా ఆయన బాటలోనే నడిచి పార్టీకి మంచి పేరు తెస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మోహన్ రామ్, మునిరాజు, విజయ్ నాయకులు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని సిఎన్ ఆర్ కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ రెడ్డి అన్నారు.సౌత్ జోన్ రాకెట్ బాల్ పోటీలలో బహుమతులు సాధిం చిన సీఎన్ ఆర్ విద్యార్థులను ఆయన మంగ ళవారం ప్రశంసించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తమిళనాడు సేలంలో ఈనెల 5, 6 తేదీలలో జరిగిన జాతీయస్థాయి రాకెట్ బాల్ పోటీలలో సిఎన్ఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు హాసిని, వనిత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని పొందారని,ఏడవ తరగతి చదువుతున్న షరీఫా, లాస్య ద్వితీయ బహుమతిని సాధించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా, వ్యాయామ ఉపాధ్యాయుడు వినోద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అర్జున్ తదితరులు బహుమతి పొందిన విద్యార్థులను ప్రశంసించారు.

## యువజన జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శిగా ఎ.నవీన్ కుమార్ రెడ్డి



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా ఏ నవీన్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. తనను ఆ పదవి కి ఎంపిక చేయడంతో మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో భాగంగా మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఉప ముఖ్య మంత్రి నారాయణస్వామి ఆయన్ని నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గతంలో మండల యువత అధ్యక్షుడిగా ఎన్నో సేవలు అందించడంతో పార్టీ తన సేవలను గుర్తించి తన ఈ పదవిని కట్టబెట్టారన్నారు. తనను ఈ పదవికి నియమించినందుకు పార్టీ అధినాయకత్వానికి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కృపాలక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, సర్పంచ్ నవీన్ కుమార్ రెడ్డి, లక్ష్మీపతి, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయులు యాదవ్, కృష్ణ స్వామి రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ లో భాగంగా కళాశాలలో సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సిహెచ్ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్య బృందం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలలో భాగంగా రక్త వర్గం తెలుపుతూ వారి శారీరిక ద్రవ్యరాశి సూచిక కొలతలు మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు రక్తహీనత వల్ల కలిగే పర్యవసానాలను దానిని పౌష్టికాహారం ద్వారా ఎలా అధిగమించవచ్చో వంటి స్ఫూర్తిదాయకమైన విషయాలను డాక్టర్ విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా వివరించారు ఈ కార్యక్రమం ఎంపీహెచ్డబ్ల్యు నర్సింగ్ అధ్యాపకులు పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీరామ చైతన్య కళాశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం 20 వ వార్డు 29 వవార్డులో ఇంటికి వెళ్లి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా కరపత్రాలు అందించారు. ఈ ఏడాదిలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ,పరిశ్రమలు, కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు మత్స్యకారులకు 20,000 గుంతల లేని రోడ్లు, 204 అన్నా క్యాంటీన్లు ద్వారా పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడం, రైతుకు 9 గంటల ఉచిత విద్యుత్తు, చేనేతల పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం ,తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇవ్వడం, అర్హత కలిగిన పింఛను దారులకు నెల నెల 4000 రూపాయలు ఇవ్వడం దివ్యాంగులకు 6000 రూపాయలు పూర్తి వైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పింఛను ఇవ్వడం మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కల్పించడం ఈ సంవత్సరం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటే పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ క్లస్టర్ గాది పాకల గోపీనాథ్. క్లస్టర్ కంటా రమేష్ యూనిట్ ఇన్చార్జ్ రమేష్ బాబు ప్రతాప్, బూత్ ఇన్చార్జులు మీర్జా, సుమతమ్మ, గోపి, భాస్కర్ గౌడ్, సురేష్, పోలూరు శ్రీనివాస్ రెడ్డి. తెలుగుదేశం నాయకులు చెంచయ్య శివ శేఖర్ రవీంద్రనాయుడు వాసు నాయుడు అరుణ్ , దేవా రెడ్డి గుత్తా విజయ్ కుమార్ కుమార్ చంద్ర పాల్గొన్నారు.

## రైతు పొలాల్లో పండ్ల తోటల పెంపకం కార్యక్రమం



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పెరియ వట్టు గ్రామ పంచాయతీలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతుల పొలాల్లో పండ్ల తోటను పెంపకం కార్యక్రమాన్ని ఎంపీడీవో శేఖర్ నాయక్ రైతులకు మామిడి మొక్కలను పంపిణీ చేసి వారి పొలాల్లో మామిడి మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కొరకు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనులను పూర్తి స్థాయిలో నిర్వహించాలని ప్రభుత్వం రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తుందని వాటిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీడీవో చేతుల మీదుగా రైతుల పొలాల్లో మామిడి పండ్ల మొక్కలను నాటి వాటి పెంపకాల గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పెరియవట్టు గ్రామ పంచాయతీ రైతులు ,ప్రజలు పాల్గొన్నారు.

## దళితులపై దాడి పాల్పడిన వారిపై కేసు నమోదు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** దళిత యువకుడి మహిళాపై దాడి పాల్పడ్డా వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ హనుమంతప్ప తెలిపారు. కార్వేటినగరం కోట చెరువు దళితవాడ చెందిన ప్రభాకర్ అతని చెల్లెలు సోమవారం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా బీసీ కాలనీకి చెందిన యువకులు లోకేష్ దాము ముని వెంకటేష్ మరో ఇద్దరూ అసభ్యకరంగా మాట్లాడడంతో వారి మధ్య వాగ్ వివాదం జరిగింది ఆకరించిన యువకులు నందిని ప్రభాకర్ పై దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

### 96 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతిరూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో పట్టపగలు ఓ ఉపాధ్యాయుని ఇంటిలో చోరీకి పాల్పడిన నిందితుడిని రూరల్ సీఐ చిన్న గోవిందు ఆధ్వర్యంలో ప్రత్యేక టీం అరెస్టు చేశారు. అతని వద్దనుండి 96 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు మీడియాకు తెలిపారు. సీఐ చిన్న గోవిందు కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం చెన్నైకి చెందిన భరద్వాజ్ ప్రేమ కుమార్ అనే గజదొంగ మంగళవారం ఉదయం అవిలాల చెరువు సమీపంలో అనుమానస్పదంగా చచ్చాడుతుండగా తిరుపతి రూరల్ స్పెషల్ టీం పోలీసులు అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించడంతో అంతర్రాష్ట్ర దొంగగా తేలింది. నిందితుడు భరద్వాజ్ ప్రేమకుమార్‌పై పలు కేసులు ఉన్నట్లు విచారణలో తేలింది. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ చిన్న గోవిందు తెలిపారు.

## జూలై 10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహణ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొనేలా అవగాహన కల్పించే సదవకాశంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0ను భావించి ఎంఈఓలు, ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్‌లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో జూలై 10న నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహణ ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఎంపిడి ఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలతో, మున్సిపల్ కమిషనర్‌లు, జిల్లా స్థాయి అధికారులు, స్పెషల్ ఆఫీసర్‌లతో మంగళవారం ఉదయం సమయంలో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూలై 10న జిల్లాలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహించబడుతుందని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. మండల స్థాయిలో ఎంపిడిఓలు, తహశీల్దార్లు, పోలీస్ శాఖ నుండి ఒక అధికారి మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు ఒక్కొక్క పాఠశాలలో కార్యక్రమానికి హాజరుకావాలని, స్పెషల్ ఆఫీసర్లు కార్యక్రమాన్ని సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. శాసనసభ్యులు, మండలి సభ్యులకు కార్యక్రమ వివరాలను ముందుగా సమాచారం అందించాలని, ప్రజా ప్రతినిధులు పాల్గొననున్న పాఠశాల వివరాలను ఎంపిడిఓలకు, తహశీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్లకు, ఎంఈఓలు ముందుగా సమాచారం అందించాలన్నారు. కొన్ని పాఠశాలలలో పూర్వపు విద్యార్థులు, దాతలు కూడా హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ వారికి ముందుగా తెలియజేయడం జరిగిందని, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయం చేసుకుని కార్యక్రమం నిర్వహించాలన్నారు. జూలై 10న ఉదయం 9 గం.లకు ప్రారంభమవుతుందని, ఉ.11 గం.ల వరకు తరగతి గదులలో విద్యార్థుల తల్లిదండ్రులతో టీచర్‌లు సమావేశం అవుతారని, ఈ సమావేశం ద్వారా విద్యార్థుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, విద్య పరంగా విద్యార్థుల పరిస్థితి, అభ్యాసనా సామర్థ్యం పెంపుకు మెళకువలు, తదితర వివరాలను తల్లిదండ్రులకు టీచర్లు వివరించడం జరుగుతుందని, తరువాత ఉ.11గం.ల నుండి ఉ.11.20 గం.ల వరకు ఆటల పోటీలు, ఉ.11.30 నుండి పాఠశాల ప్రాంగణంలో ప్రజా ప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, అధికారులు, దాతల ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని దాదాపు 2వేల పాఠశాలలలో 1వ తరగతి నుండి 10 తరగతి వరకు, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 35,000 మందివిద్యానభ్యసిస్తున్న సుమారు 3 లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొనేలా అవగాహన కల్పించే సదవకాశంగా ఈ కార్యక్రమాన్ని చూడాలన్నారు. పిల్లలే ఆహ్వానాలను తల్లి దండ్రులకు అందిస్తారని, ఆహ్వానం తో పాటు ఒక ఫార్మాట్ ను కూడా ఇస్తారని, తల్లి తండ్రులు ఆ ఫార్మాట్ పై వారి అభిప్రాయాన్ని రాసి ఇస్తారన్నారు. పండగలా నిర్వహించే ఈ కార్యక్రమాలలో పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల చదువు, భవిష్యత్తు, ఆరోగ్యం తదితర అంశాలపై చర్చ జరుగుతుందని, టీచర్, స్టూడెంట్, పేరెంట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి గత ఏడాది సాధించిన ప్రతిభను, ఈ ఏడాది సాధించవలసిన దానిగురించి చర్చజరుగుతుందన్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.



## ఘనంగా వైయస్ఆర్ జయంతి

### దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి. మేజర్‌న్యూస్:** పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్



వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలను శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వజయంతి సందర్భంగా శ్రీకాళహస్తి వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నాం ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి కేక్‌కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నిరుపేదిక ఉండడానికి ఇల్లు, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం, రైతులకు ఉచిత కరెంటు, అదేవిధంగా విద్యార్థులకు చదువుకునే దానికి ఫీజు రీయింబర్స్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, పథకాలన్నీటిని కూడా ప్రవేశపెట్టారు. 108 అంబులెన్స్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనేక పథకాలను నవరత్నాలు ద్వారా పథకాలను తీసుకొచ్చి అనేకమంది లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు, చంద్రయ్య నాయుడు, షేక్ సిరాజ్‌బాషా, పఠాన్ ఫరీద్,శివ యాదవ్, పగడాల రాజు, శ్రీవారి సురేష్, ఉదయ్ కుమార్, గోర, బాలిశెట్టి చంద్రశేఖర్, సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్, డాక్టర్ శంకర్, కొల్లూరు హరినాథ్‌నాయుడు, ముగరాల గణేష్, సుబ్రహ్మణ్యం, భాస్కర్ ముదిరాజ్, జయరామయ్య, పెరుమాళ్ చౌదరి, వేలూరు రమేష్, వల్లం గోపి, పెరుమాళ్ రెడ్డి, పసల సురేష్, సుధాకర్, రాజేంద్ర, ఆర్కాడ్ శంకర్, పులి రామచంద్ర, ఆరిఫ్, రాజా ముదిరాజ్, మాభాష, బాబు, మల్లెంభాకం మునికృష్ణారెడ్డి, ఉన్నం సునీల్‌నాయుడు, జూమ్లేష, జయకృష్ణ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, చింత రాజేంద్ర, వీరేంద్ర, జగదీశ్వరయ్య, సాయిబాబానాయుడు, సుదర్శన్‌రావు, గున్నయ్య, మునిరత్నం, బాల ప్రసాద్, ముని రాజా, సర్పంచ్ సుబ్రహ్మణ్యం నాయుడు, సర్పంచ్ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, సుబ్రమణ్యం, గంగాధర్, రఘురామయ్య, కన్నలి భాస్కర్ రెడ్డి, వీరాస్వామి, విజయ్‌కుమార్‌రెడ్డి, సునీతసింగ్ పాల్గొన్నారు.

## బేస్ బాల్ జట్ల ఎంపిక

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (మంగళం ట్రెండ్స్) క్రీడా మైదానంలో మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా "బేస్ బాల్" పురుషులు, మహిళల క్రీడాకారులను ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులునాయుడు ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుండి 150మంది క్రీడాకారులు హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా బేస్ బాల్ సంఘ అధ్యక్షుడు సోము రవికుమార్,పీపుల్ చారిటీ అధ్యక్షుడు మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలని సూచించారు. ఎంపిక పోటీలలో చిత్తూరు జిల్లా అలాగే తిరుపతి జిల్లా క్రీడాకారులను 18 మంది పురుషులను 18 మంది మహిళలను చొప్పున ఎంపిక చేయడం జరిగింది.ఈ ఎంపిక పోటీలను తిరుపతి జిల్లా కార్యదర్శి సాంబశివరావు, చిత్తూరు జిల్లా కార్యదర్శి ప్రకాష్,చిత్తూరు జిల్లా పిఈటి అసోసియేషన్ కార్యదర్శి నూరుద్దీన్, నందకుమార్, ప్రసంగి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ



రామచంద్రయ్య, కోఆర్డినేటర్ శ్రీధర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. ఎంపికైన క్రీడాకారులు 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు సత్యసాయి జిల్లా కదిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొంటారు.




ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## వైయస్సార్ ఘాట్ వద్ద అంజలి ఘటించిన తిరుపతి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వజయంతి సందర్భంగా ఇడువులపాయ, వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డితో కలిసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డిసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఏనలేని సేవ చేశారని, పేద ప్రజలు బాంధవుడు అని, కాంగ్రెస్ పార్టీ అంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలను అమలు చేసినటువంటి మహనీయుడు రాజశేఖర్ రెడ్డిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి మైఎస్సార్ జయంతి



**తడ, మేజర్‌న్యూస్:** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా" వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన సందర్భంగా మంగళవారం తడలో కాంగ్రెస్ నాయకులు ఆంబాకం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలే ఆయన గొప్పతనానికి నిదర్శనమని, కాంగ్రెస్ పార్టీ అంటే రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించిన మహోన్నత వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని భాస్కర్ రెడ్డి కొనియాడారు, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పక్క రాష్ట్రంలో కూడా అమలవుతున్నాయి అంటే అది ఆయన గొప్పతనానికి నిదర్శనమని ఇప్పుడున్న ప్రభుత్వాలు మాటలే తప్ప చాతల లేని ప్రభుత్వాలని విమర్శించారు. తడ పట్టణంలోని నిరుపేదలకు ఆయన చేతుల మీదగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎన్ మురళి, చిరంజీవి, కాంగ్రెస్ ఓబీసీ జిల్లా చైర్మన్ భాస్కర్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ నిత్యానందం, ఎస్సీ సెల్ తడ బాబు, బాలరాజు, ఏకాంబరం మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అందరి వాడు వైయస్. రాజశేఖర్ రెడ్డి జయంతి



**సూళ్ళూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరు పేట మున్సి పాలిటి ఛైర్మన్ దబ్బల శ్రీ మంత్ రెడ్డి ఆద్వర్యంలో మంగళ వారం అందరి వాడు అపర భగీరధుడు, దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం వైయస్ ఆర్. విగ్రహానికి పాలాభి శేషం చేసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు భాండవుడు పెద ప్రజల పెన్నిధి. వై.యస్.రాజశేఖర్ రెడ్డి మన మధ్యలో లేక పోవడం భాధాకరం. అయితే తండ్రి ఆశయాలను ముందు కు తీసుకు పోయి బడుగు బలహీన వర్గాలకి అనేక సంక్షేమాలను ప్రజలకు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రఘు.మాజీ డి.సి.యం.డైరెక్టర్ జి. సురేష్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, యం శేషారెడ్డి, రవిరెడ్డి, సుశీలమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :** దొరవారిసత్రంలో మంగళవారం దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొరవారిసత్రం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టడం జరిగింది.అనంతరం మండల కేంద్రంలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి మాట్లాడుతూ 6 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడని అన్నారు.అలాగే దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను తగ్గట్టుగా తండ్రికి తగ్గ తనయుడుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మంచి జరిగే విధంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు.వైఎస్ఆర్ జయంతి వేడుకలు 9గంటలకి అయినప్పటికీ,వైఎస్ఆర్ విగ్రహం వద్దకు పోలీసులు 8గంటలకే చేరుకొని వైయస్సార్ సిపి నాయకులను, ప్రజలను పంపించివేయడం చాలా దారుణం అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల సీనియర్ నాయకులు వేణుంబాకు మునుస్వామి నాయుడు, రాజగోపాల్, బాబురెడ్డి, మణి, దయాకర్ రెడ్డి, వేమురెడ్డి, గోను ప్రసాద్ పాల్గొన్నారు.

# కుప్పం వైసీపీలో భగ్గుమన్న విభేదాలు

**- వైఎస్ఆర్ జయంతి రోజు బట్టబయలైన విబేధాలు**
**- చేరొపక్క వైఎస్ఆర్ కు నివాళులు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం వైసిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడినాటి నాటి నుంచి నివురుగప్పిన నిజంలా ఉన్న విబేధాలు మంగళవారం బయటపడింది. 2024 జూన్ నా కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వైఎస్ఆర్సిపిలో విభేదాలు మొదలయ్యాయి. ఇంచార్జ్ భరత్, కొంతమంది అసంతృప్తి నాయకుల మధ్య మొదలైన విభేదాలు సస్పెండ్ల వరకు వచ్చింది. ఏకంగా శాంతిపురం జడ్పిటిసి శ్రీనివాసులతో సహా 30 మంది వరకు సస్పెన్షన్ వేటుపడింది. అంతేకాకుండా కుప్పం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎన్నిక సందర్భంగా మరో 20 మందిపై సస్పెన్షన్ వేటు వైసీపీ అధిష్టానం వేసింది. అప్పటినుంచి సస్పెన్షన్ కు గురైన నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ భరత్ కు వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహిస్తూ తమ గోడును అధిష్టానానికి వినిపించే ప్రయత్నంలో పడ్డారు. భరత్ తమను ఎప్పుడు గుర్తించలేదని పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న తమకు ఎలాంటి పదవులు గాని, లబ్ది గాని భరత్ చేకూర్చలేదని వసనాడు మురళి, చేలేపల్లి రవి, సర్దార్ బాష వంటి నాయకులు ఆరోపిస్తూ భరత్ పై ఎర్రజెండా ఎగరేస్తూ వస్తున్నారు. ఇక్కడితో ఆగకుండా సమావేశాలు, వాట్సాప్ గ్రూపులు నిర్వహిస్తూ భరత్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. భరత్ ఉన్నంతకాలం కుప్పంలో పార్టీ అభివృద్ధి జరగదని భరత్ అను తొలగించి వేరే నాయకున్ని నియమించాలని గట్టి డిమాండ్ తో ప్రయత్నాలు చేస్తున్నారు.పలు దపాలుగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని కలిసి తమ అసమ్మతిని వెళ్లగక్కుతూ వస్తున్నారు. భరత్ ఉంటే కుప్పంలో పార్టీకి నష్టం తప్ప లాభం ఉండదని ఆయన దృష్టికి తెచ్చారు. తను సర్దుబాటు చేస్తానని స్వయంగా రామచంద్రారెడ్డి చెప్పిన ఆ దిశగా చర్యలు లేకపోవడంతో అసమ్మతి నాయకులు చరోదారిన నడుస్తున్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి ని కలిసేందుకు ఎవరు ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. ఎలాగైనా అధినేతను కలిసి తమ గోడును వెల్లవించి పార్టీకి జరుగుతున్న అన్యాయాన్ని వివరించి భరత్ ను తప్పించాలని గట్టి ప్రయత్నంలోనే ఉన్నారు.ఈ క్రమంలో మంగళవారం దివంగత నేత వైయస్సార్ జయంతి వేడుకలను అసమ్మతి నాయకులు ప్రత్యేకంగా నిర్వహిస్తూ వచ్చారు. కుప్పం ఇంచార్జి భరత్ ఉదయం నాలుగు మండలాలకు వెళ్లి వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెళ్లిన తర్వాత అసమ్మతి నాయకులు సైతం నాలుగు మండలాలు తిరుగుతూ వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రస్తుతం కుప్పంలో ఈ అసమ్మతి నాయకుల పై చర్చ సాగుతుంది.



## నిన్ను మరువం రాజన్న : పోలంరెడ్డి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని నిన్ను మరువం రాజన్న అంటూ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పెళ్ళకూరు గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్య వంటి గొప్ప పథకాలను దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. రెండు ఉమ్మడి రాష్ట్రాల తెలుగు ప్రజలు ఇప్పటికీ తమ గుండెల్లో పెట్టుకొని ఉన్నారన్నారు. పేదల కోసం పరితపించిన వ్యక్తి వైఎస్ఆర్ అని, వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో అమలు చేశారన్నారు. రాష్ట్రంలో విధ్వంసకర పరిస్థితులు కొనసాగుతున్నాయని, వైయస్సార్ విగ్రహాలను ధ్వంసం చేసిన తెలుగు ప్రజల గుండెల్లో నుంచి ఆయనను వేరు చేయలేరని వారు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు అండగా వైస్సార్సీపీ నిలుస్తుందని వారు తెలియచేసారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం,వైస్ ఎంపీపీ బెల్లపు వెంకట రాఘవరెడ్డి ,పునబాక ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్ స్వామి, జెసిఎస్ కన్వీనర్ కరణం రఘు నాయుడు,బండి బాలు, సాగి జితేంద్ర, అట్ల కిష్టయ్య, అట్ల గోపాల్, ఎల్లు మోహన్, కన్నలి బాలాజీ, శ్రీపురం మునిరాజ,గంజి దయా కృష్ణా యాదవ్,చెంబేడు వైసీపీ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అపర భగీరదుడు వైస్సార్‌కు ఘన నివాళులు అర్పించిన మండల కన్వీనర్ కెలవి ఆర్ముగం

**తడ, మేజర్ న్యూస్:** అపర భగీరథుడు, రైతు బాంధవుడు, ఆరోగ్య శ్రీ సృష్టికర్త మరపురాని మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మహనీయుడికి తడ మండల కన్వీనం, తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో బోడి లింగాలపాడు సమీపాన ఉన్న మహానేత "డాక్టర్ వైఎస్ఆర్" విగ్రహానికి పూలమాలలువేసి, ఘనంగా నివాళులర్పించి అనంతరం కేక్ కట్టుచేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వైయస్ వైసీపీ నేతలు జనహృదయాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారని కన్వీనర్ కెలవి ఆర్ముగం కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వైయస్ఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు దివంగత మాజీ ముఖ్యమంత్రి



వైఎస్ రాష్ట్రంలో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజా మన్ననలు పొందారని అన్నారు. ప్రస్తుతం ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అదే స్థాయిలో 2014,19 లో పాలన సాగించారని వైయస్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేదలకు బ్రెడ్లు, పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో తడ కండ్రిగ సర్పంచ్ తుమ్మా శశి కుమార్, పూడి సర్పంచ్ పరమేశ్వర్ రెడ్డి బివిపాలెం సర్పంచ్ ప్రకాష్, వైసీపీ సీనియర్ నాయకులు మునస్వామి రెడ్డి, తడ రాజ్ కుమార్, జేడీ రాజు, రమేష్, శివ, సిహెచ్ సుధాకర్, తిరుమల, జయ కుమార్ వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పరిశ్రమల స్థాపనకు సింగల్ విండో పద్ధతిలో అనుమతుల మంజూరు వేగవంతం చేయండి

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగల్ విడో ద్వారా అనుమతులు మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపన జరిగితే యువతకు పత్యక్ష ఉపాధి లభిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు వేగవంతం చేయాలని ఆదేశించారు. యువతకు ఉపాధి కల్పనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.8.39 కోట్లతో 547 సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఉత్పత్తులు ప్రారంభించడం జరిగిందని, తద్వారా 1,604 మందికి ఉపాధి లభించడం జరిగిందన్నారు. రూ.3,494 కోట్లతో 13 పెద్ద మరియు మాధ్యమ, రూ.117 కోట్లతో 38 సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల స్థాపనకు సింగల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించినట్లైతే సుమారు 20 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 2025 నుండి ఇప్పటి వరకు సింగల్ డెస్క్ విధానం లో 532 దరఖాస్తులు అందగా అందులో 520 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని, అందిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి మంజూరు చేయాలని బ్యాంకర్ లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిలో పి ఎం జి ఈ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు జూలై రెండవ వారం నుంచి, గ్రామ వార్డు సచివాలయాలలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్లకు ప్రభుత్వం అమలు చేసే వివిధ యాప్ పైన శిక్షణ తరగతు కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిఎంను ఆదేశించారు. పిఎం విశ్వకర్మ యోజన కింద 2,131 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి ఇప్పటి వరకు 1,843 మందికి లబ్ధి చేకూర్చి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఎం ఎస్ ఎం ఈ లకు ప్రోత్సాహకాలు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ ద్వారా మే 2025 నుండి జూలై మొదటి వారం వరకు అందిన దరఖస్తులను పరిశీలించి 80 యూనిట్లకు గానూ రూ.2.22 కోట్లు సబ్సిడీ మంజూరుకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలో వివిధ సంబంధిత శాఖల ద్వారా లబ్ధిదారులకు అందిన సేవల సంతృప్త స్థాయిని అంచనా వేయడం జరుగుతుందన్నారు. వచ్చే సమావేశంలో కచ్చితంగా డిఆర్డిఏ అధికారులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం ఇండస్ట్రీ సి సూరిబాబు, డిప్యూటీ కమిషన్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ వై.వి కే సుబ్బారావు, ఫ్యాపిస ప్రతినిధి కే మధుసూదన్, ఫుడ్ ప్రాసెస్ అసోసియేషన్ ప్రతినిధి కే గోవిందబాబు తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పంచాయతీల అభివృద్ధికి రూపకల్పన చేయాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. మంగళవారం వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం లకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2023 జూన్ నుంచి పిడిఐ స్థానంలో పంచాయతీ పురోగతి సూచికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2023-2024 ఆర్థిక సంవత్సరం యొక్క పంచాయతీ పురోగతిని అంచనా వేయడానికి పిఎఐ పేరున పిఎఐ 2.0 గా మార్చడం జరిగిందన్నారు. పంచాయతీ పురోగతి సూచిక భారతదేశంలోని గ్రామ పంచాయతీల సమగ్రాభివృద్ధిని పురోగతిని, స్థానిక వర్గాల శ్రేయస్సు, మరియు స్థితిని, వివిధ సామాజిక ఆర్థిక స్థితిగతులను అంచనా వేయడానికి సాధనముగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. పంచాయతీ అభివృద్ధిని అంచనా వేసి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు కేటాయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఓ నాగమణి, ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో కోదండరామిరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ మధుసూదన్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# వసుధప్రియకు డాక్టరేట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్.పి.వసుధప్రియకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఎగ్జామినేషన్ డీన్ అనురాధ తెలిపారు. ఈమె ఆ విభాగం ఆచార్యులు సునీత బాయ్ మార్గదర్శకత్వం లో "ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సి సి ఇ ఇన్ ప్రైమరీ స్కూల్స్ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ రిలేషన్ టు టీచర్'స్ అవేర్నెస్, ఆటిట్యూడ్ అండ్ స్ట్రెస్" అంశంపై వర్సిటీకి పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకు గాను ఎస్.పి వసుధ ప్రియకు డాక్టరేట్ ప్రధానం చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అధ్యాపకులు పరిశోధన విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని వెదురుకుప్పం మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన వెదురుకుప్పంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని వారు అన్నారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మండలంలోని దేవళంపేట, పచ్చికాపలం, కొమరకుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, గంట వారి పల్లి, జక్కిదొన ప్రధాన కూడళ్లో జయంతి ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# వైయస్సార్ ఆశయసాధనకు కృషి చేద్దాం

**మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** దివంగత నేత వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త పనిచేయాలని మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు వైయస్సార్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారీ కేకులు కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ 108 వాహనాలు వంటి నూతన సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు పేదల పాలిట పెన్నిధిగా నిలిచి ప్రత్యక్ష ఒకే జీవితాన్ని అంతం చేసిన రాజశేఖర్ రెడ్డి ఎంతో గొప్పవాడిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీపీ ఏవి, బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ రాణి, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు గిరిధర్ రెడ్డి, యోగానంద రెడ్డి, సతీష్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అనుపల్లి పంచాయతీ సర్పంచ్ సాంబ యాదవ్, రాయలచెరువు పంచాయతీ సర్పంచ్ మురగయ్య, నడవలూరు పంచాయతీ సర్పంచ్ గణపతి రెడ్డి, అనుపల్లి పంచాయతీ యువ నాయకుడు బాబు రెడ్డి, నిరంజన్ రెడ్డి, మార్కొండ రెడ్డి, సాంబశివ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, పుష్పకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బాలమురళి రాయల్, కోటేశ్వర్ రాయల్, సాంబయ్య రాయల్, బండి జయమ్మ, కాంతమ్మ, జయ లక్ష్మమ్మ, భాస్కర్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయం ముందు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మొదలియార్ సంఘం జిల్లా కార్యదర్శి జ్ఞాన జగదీష్ ఆధ్వర్యంలో సంతపేటలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎం సి విజయానంద రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంసీ విజయానంద రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో ప్రజా అభిమానం కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన పని చేసిన కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుర్తుపెట్టుకోవడం వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కిందన్నారు. ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవంగా రాజశేఖర్ రెడ్డి చిరకాలం నిలిచిపోతారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ



జయంతి వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, చూడ మాజీ చైర్మన్ పురుషోత్తం రెడ్డి నాయకులు గాయత్రీ దేవి లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీ పురోగతి వివరాలను పారదర్శంగా సేకరించాలి

– పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండికేటర్ శిక్షణలో ఎంపీడీవో ప్రసాద్



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** పంచాయతీ పురోగతి వివరాలను పారదర్శంగా సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలని తిరుపతి జిల్లా వరదయ్యపాలెం ఎంపీడీవో ప్రసాద్ కోరారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ అడ్వాన్స్ మెంట్ ఇండికేటర్ సర్వేపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్,ఎంఈఓ సరస్వతి,వరదయ్యపాలెం పిహెచ్సి వైద్యాధికారి ఉదయ్ కుమార్,తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ 2022-23, 2023-24 సంవత్సరాలు సంబంధించి పంచాయతీ పురోగతిపై వివరాలను సేకరించాలన్నారు.ప్రధానంగా 17 శాఖల నుంచి వివరాలను సేకరించి నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు.ప్రధానంగా పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్,రెవెన్యూ,ఆరోగ్యం తదితర శాఖల నుంచి వివరాలను సేకరించాలన్నారు.వివరాల సేకరణ పూర్తయిన తర్వాత గ్రామసభ నిర్వహించి ఆమోదం తీసుకోవాలన్నారు.అనంతరం ఆయా పంచాయతీ సెక్రటరీలు పంచాయతీ పురోగతి వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తే వాటిని ఆయా మండల్ పరిషత్ అధికారులు అప్రూవల్ చేయడం జరుగుతుందన్నారు.తదనంతరం వీటిని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పరిశీలించి పంచాయతీ పురోగతిపై స్కోరింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎంఈఓ సరస్వతి మాట్లాడుతూ పంచాయతీ పురోగతిపై నిర్వహించే సర్వే వల్ల నిర్దిష్ట రంగాల్లో బలహీనతలను గుర్తించడానికి వీలు పడుతుందన్నారు.తద్వారా వాటిని అధికమించడానికి తగు చర్యలు చూసుకోవడానికి సహాయపడతాయన్నారు.వీటి వల్ల భవిష్యత్తులో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకోవడానికి అవకాశం ఉందన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో వరదయ్యపాలెం పీహెచ్సీ ఎంపీహెచ్ఈఓ,పంచాయతీ సెక్రటరీలు,డిజిటల్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పండ్లతోట పెంపకంలో రైతులకు ప్రభుత్వం

# ప్రోత్సాహం అందిస్తుంది :కలెక్టర్



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున పండ్ల తోటల పెంపకం కార్యక్ర మంలో భాగంగా మంగళ వారం స్థానిక తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం నందు ముని కృష్ణయ్య పొలంలో కొబ్బరి చెట్లు నాటడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 5 ఎకరాలు లోపు ఉన్న ఎస్ సి ,ఎస్ టి, చిన్న , సన్న కార రైతులు ఈ ఈ పథకానికి అర్హులు అని తెలిపారు. జిల్లా లో ఈ రోజు 500 ఎకరాలలో కొబ్బరి చెట్లు నాటేల లక్ష్యంగా చేసుకొని నాటడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో ఈ పథకం కింద ఒకే రకమైన పంటల పెంపకం కాకుండా రైతులకు నచ్చిన విధంగా వివిధ రకాల పండ్ల తోటల పెంపకం చేపడుతున్నామని తెలిపారు.. పండ్ల తోటల పెంపకానికి నిర్వహణ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది అని తెలిపారు. అనంతరం రైతు పొలంలో సమీపంలో చేపట్టిన పశువుల నీటి తొట్టెను పరిశీలించి వేసవికాలంలో పశువులకు దాహం తీర్చేందుకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, తాసిల్దార్ రామాంజనేయులు నాయక్, ఎంపీడీవో రామచంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బోయకొండ గంగమ్మ సన్నిధిలో రామోజీ గౌడ

**చౌడేపల్లి రూరల్, మేజర్న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను బెంగ ళూరుకు చెందిన రామోజీ గౌడ తన కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. కమి షనర్ ఏకాంబరం వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. రామోజీ గౌడ ఆయన సతీమణి మంజులలు రూ 25 వేలు, మదనపల్లి మాధవరెడ్డి రాధా రాణి రూ 10 వేలు ఆలయంలో జరుగుతున్న అన్న దాన వినియోగానికి విరాళంగా అందించారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి పవిత్ర తీర్థ ప్రసాదాలనుంచారు. ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖర్ రెడ్డి

# జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి పురస్కరించుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తెయ్య నాయుడు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి చేసిన ప్రజాహిత అభివృద్ధి కార్యక్రమాలు జలేజ్ఞమున అయితే నేమి, ఆరోగ్యశ్రీ కార్డు అయితేనేమి, మహిళలకు పావలా వడ్డీ అయితేనేమి ,ఇందిరమ్మ ఇల్లులు తదితర పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య లీడర్లు 2003 లో పాదయాత్ర చేసి బడుగు, బలహీన, దళిత, వ్యవసాయ రైతులు తదితర ప్రజలతో మమేకమై సాధక బాధకాలు తెలుసుకొని 2004 ఎన్నికలలో ఘన విజయాన్ని సాధించారు. తదుపరి 2009లో రెండవసారి ఎన్నికలలో కూడా విజయాన్ని సాధించారు తదుపరి మూడు నెలలకే హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించడం జరిగింది. ఆయన లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి, పేద ,బడుగు, బలహీన, దళిత తదితర సామాజికలకు తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్ .బత్తెయ్య నాయుడు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలోబీ వడివేలు, జనార్ధన్ రెడ్డి, వెంకట ముని, కూలి. రవి, గోపి, శివకుమార్, నాగూర్ అయ్యా, మోహన్, సురేష్, ఆర్ముగం, అశోక్ రెడ్డి, భాష, పుష్ప, వానమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సాయినాధుని దర్శించండి బాబాకృపకు పాత్రులుకండి..!



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి పాతపేట శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలోని సాయినాధుని దర్శించి ఆయన కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్త వీరంగారి రమేష్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి తిథికి సరియగు 10 వ తేదీ గురువారం శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మహోత్సవానికి విచ్చేసి భక్తులు సాయినాధుని కృపాకటాక్షాలు పొందవలసిందిగా ఆయన పేర్కొన్నారు. 09.07.25 వ తేదీ బుధవారం ఉదయం ఆలయంలో కాగడ హారతి (సుప్రభాత సేవ) సాయినాధుల క్షీరాభిషేకం, సర్వదర్శనం, ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు ధూప్ హారతి, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం కలశ స్థాపనం, రాత్రి 9 గంటలకు శేజ్ హారతి (పవళింపు సేవ) ఉంటుందన్నారు. ఈ రెండు రోజులు దాత మావిళ్ళపల్లి శాంతారామ్ అన్నదానం మరియు ప్రసాద వితరణ నిర్వహిస్తారన్నారు. 10 వ తేదీ మధ్యాహ్నం అన్నసంతర్పణ సాయంత్రం ఏడు గంటలకు గ్రామోత్సవం (ఊరేగింపు ) ఉంటుందని భక్తాదులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని రమేష్ రెడ్డి కోరారు. ఆలయంలో నిత్య పూజ ఆలయ నిర్వహణ ఆలయ అభివృద్ధి ఇతరిత్రా కార్యక్రమాలకు భక్తాదులు ఇతోధికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్సార్



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** ప్రజా పాలన తెలిసిన వ్యక్తిగా సంక్షేమ పథకాల సృష్టికర్తగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చరిత్ర ఎక్కారని పలువురు వైసిపి నాయకులు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ లో ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. విగ్రహానికి పూలమాలవేసి భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సైతం ప్రపంచ దేశాలు కొనియాడేలా పాలించి చూపిన ఘనత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పిటిసి దామోదర్ రాజు, మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి ,ఎంపీపీ గాజుల రామ్మూర్తి ,ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, సుధాకర్ రెడ్డి, వైకాపా విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, మండల కార్యదర్శి టానాదర్ నాగరాజా ,మాజీ మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు, రుక్మిణమ్మ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దె సత్యనారాయణ, తొండ శ్రీరాములు, హరీష్ రాయల్, పవన్ రాయల్, రవిచంద్ర రెడ్డి, సర్పంచులు శ్రీరాం భరత్ వరుణ్, ఓబుల్ రెడ్డి ,వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హృద్రోగ బాధితరాలికి రాజనేని సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రేణుక వైద్య ఖర్చులకోసం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు ఆర్థికసాయం అందచేశారు. మంగళవారం ఉదయం సంస్థ బాధ్యులు 15వేల రూపాయలను ట్రస్ట్ సభ్యులు ప్రజేంద్రరెడ్డి, భాస్కర్‌ల ద్వారా రేణుక తల్లి సుజాతకు అందజేశారు. చిల్లకూరు మండలం నెలబల్లి రెట్టపల్లి అరుంధతివాడకు చెందిన కురు గొండ రేణుక అనే 13.సంవత్సరాల బాలిక గత కొన్నేళ్లుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. కూలి పనులు చేసుకుని జీవనం సాగించే రేణుక తల్లిదండ్రులు పాపకు వైద్యం చేయించే స్తోమత లేక రాజనేని శ్రీనివాసులు నాయుడును ఆశ్రయించారు. ఎంతోమంది నిరుపేదలకు విద్యా, వైద్యం అందిస్తున్న ఆయన వెంటనే స్పందించి రూ.15వేలు అందించినట్లు ట్రస్ట్ సభ్యుడు ప్రజేంద్రరెడ్డి తెలియజేశారు.



## ప్రజా పరిపాలకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

**కేవీవీపురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కేవీబి.పురంలో మంగళవారం ఉదయం ఇండియన్ పెట్రోలియం, గ్యాస్ కంపెనీ అధినేత ఉమ్మడి జిల్లాల వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ, రాష్ట్ర మాజీ ముదిరాజ్ సంఘం డైరెక్టర్ తేరణి ధనుంజెయుల రెడ్డి డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయ కర్పూర హారతులు ఇచ్చి పూజలు చేసి 76వ జయంతిని జరిపారు. తెరని ధనుంజయుల రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావానికి, బలోపేతానికి డాక్టర్ వైయస్సార్ ప్రాణం పోసారని ఆయన క్రమశిక్షణ విధేయత దక్షిత ఆయనకు ఆయనే సాటి అని చెప్పడం జరిగింది. అనంతరం శేఖర్ రెడ్డిని స్మరిస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ధనుంజలిడితో పాటు గోనేరు మోహన్ నాయుడు, అశోక్ రెడ్డి, కృష్ణయ్య, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్ నాయకులు పాల్గొనడం జరిగింది.



## పండ్ల తోటలు పెంపకం రైతులకు వరం : ఎంపీడీఓ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమగనిపల్లి పంచాయతీ బోడి నాయన పల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీపథకంలో భాగంగా రైతు ధర్మవరం కృష్ణప్ప పొలంలో మంగళవారం ఎంపీడీవో లీలా మాధురి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమా న్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పండ్లతోటల పెంపకం రైతులకు వరం అన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్స రంలో మండలంలో 150 ఎకరాలలో పండు తోటల పెంపకం పనులు మంజూరు అయ్యా యని ఉపాధి హామీ పథకం కింద 20 రకాల పండ్ల మొక్కలు పెంచుకునే అవకాశం రైతుల కు కల్పిస్తున్నట్లు అలాగే మల్లెపూలు రోజాపూల తోటలు మునగ తోటలు కూడా పెంచుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఓ శివకుమార్ మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన అధ్యక్షులు రూపాక్షి ప్రసాద్‌స్వామి గంగాధర్ సుబ్రమణ్యం శ్రీనివాసులు వెంకటరమణ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయతీ పురోగతి వివరాలను పారదర్శంగా సేకరించాలి

**సత్యవేడు మేజర్‌న్యూస్:** పంచాయతీ పురోగతి వివరాలను పారదర్శంగా సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో త్రివిక్రమరావు కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ అడ్వాన్స్ మెంట్ ఇండికేటర్ సర్వేపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంఈఓ రవి,దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి హర్షవర్ధన్ తదితరులు హాజరయ్యారు. ఎంపీడీఓ త్రివిక్రమరావు మాట్లాడుతూ 2022-23, 2023-24 సంవత్స రాలు సంబంధించి పంచాయతీ పురోగతిపై వివరాలను సేకరించాలన్నారు. ప్రధానంగా 17 శాఖల నుంచి వివరాలను సేకరించి నమోదు చేయాలన్నారు. అనంతరం సర్వే విధానాన్ని రిసోర్స్ పర్సన్ మణికంఠ వివరించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో దాసుకుప్పం పీహెచ్సీ ఎంపీహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## మెగా పిటిఎంను జయప్రదం చేయండి

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీన చిత్తూరు మండలంలో నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ను జయప్రదం చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ మేరకు చిత్తూరు మండలములో ఈనెల 10వ తేదీన ఉదయం 9.30 గంటలకు జరుగు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు సచివాలయ సిబ్బందకి విదులు కేటాయించడమైనదని, సదరు సమావేశంలో పాఠశాలలో విద్యావిధానం, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకము, తాగునీరు, పరిశుద్ధ్యం, విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం, పాఠశాల లో మౌళిక సదుపాయాల మొదలగు అంశములు గూర్చి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించవలసిన ఉంటుందన్నారు. మెగా పిరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి తెలుగువాడి గుండె చప్పుడు వైయస్ఆర్

**ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు**
**సంక్షేమం అభివృద్ధి నిలువెత్తు రూపం**
**రాష్ట్ర కార్యదర్శి పి.యన్. నాగరాజు, యువరాజు కొనియాడారు**

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటలో మహానేత వై.యస్ ఆర్76వ జయంతి సందర్భంగా వి.కోట మండలంలో వి.కోట పట్టణంలో వై.యస్ఆర్ సర్కిల్ నందు దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి వై.యస్.ఆర్.సిపి రాష్ట్రకార్యదర్శి పి.యన్ నాగరాజు, మండల కన్వీనర్ యం.పి.పి యువరాజు పూలమాలలు, పాలభిషేకం చేసి నివాళులు అర్పించి వైయస్సార్ విశిష్టతను కొని ఆడారు. వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శి పి.యన్ నాగరాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎందరో ముఖ్యమంత్రులు వచ్చిన ఎవ్వరు కూడా దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి చేసిన పరిపాలన ఎవరు



దరిదాపుల్లో కూడా అందుకోలేని ఈరోజు మనకు కనబడుతూ ఉంది. వై.యస్.ఆర్ ఆంధ్రప్రదేశ్లో దివంగత నేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు ప్రజల ముందు కు తీసుకుని వచ్చాడు. ఆరోగ్యశ్రీ అయితేనేమి, రుణమాఫీ,ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, హంద్రీనీవా సుజల స్రవంతి అనేక సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకొనొచ్చాడు. ఆయన మార్కు ప్రతి ఒక్క హృదయంలోని ఇప్పటికీ చిరస్థాయిగా మిగిలి



పోయింది. అదేవిధంగా తనయుడ వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదే అడుగుజాడల్లో అదే పథకాలు కొనసాగించాడు. 2024 ప్రభుత్వం మారి తర్వాత సూపర్ సిక్స్ అని అనేక పథకాలు ఊదురుగొట్టారు ఒక పథకం సక్రమంగా నెరవేర్చ కుండా గుండు సున్నా మారిందని ఎద్దేవ చేశాడు.ప్రజల్లో వ్యతిరేకత అనేది తారస్థాయికి చేరుకుందని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందన్నారు. నెల్లూరు జిల్లాలో కొవ్వూరులో ప్రసన్న కమార్ రెడ్డి ఇంటిపై తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు మారనాయధాలతో తీవ్రమైన దాడి చేశారని ఇటువంటి సాంప్రదాయం ఈ ఆంధ్రప్రదేశ్లో కాకుండా యావత్తు భారతదేశంలో జరిగిన చరిత్ర లేదని మండిపడ్డాడు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని ఇప్పటికే మా నాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేస్తున్నాడని చెప్పారు. ఇకనైనా ప్రభుత్వం మంచి పరిపాలన ప్రజలకు అందించాలని మీకు ప్రజలు ఇచ్చిన మ్యాండిటరీని ప్రజలుకు సూపర్‌సిక్స్ ద్వారా అందించాలని కోరారు. మండల కన్వీనర్,యం.పి.పి మాట్లాడుతూ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి సువర్ణ పాలన అందించారు.వైయస్ఆర్ పాలన ఇలాగే ఉండేదా అని ఈతరం వారు అనుకునేలా పరిపాలన చేసారు.తండ్రి వెళ్తూ వెళ్తూ తన కొడుకును మనకు అప్పగించి, తన కొడుకుకి మనల్ని అప్పజెప్పి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వై.స యం.పీపీలు లక్ష్మారెడ్డి, డాక్టర్ తమీం, అమర్నాథ్, పూల నాగరాజు, సర్పంచులు, వార్డు మెంబర్లు, యం.పి.టి.సిలు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీశక్తి భవనంలో మంగళ వారం జరిగిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంకు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, ఇంజనీరింగ్ సహాయకులు, ఏఎన్ఎంలు హాజరయ్యారు. పంచాయతీ అభివృద్ధి సూచిక వర్షన్ 2.0 శిక్షణా కార్యక్రమం 2023 24 ఆర్థిక సంవత్సరం మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి సూచికలను నమోదు చేసి కేంద్రం ఎంపిక చేసే అవార్డులకు పంపు కొనుటకు గాను మండలస్థాయి శిక్షణ కార్యక్రమమును ఏర్పాటు చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ట్రైనింగ్‌ను నెల్లిపూడి పంచాయతీ కార్యదర్శి ఎం.మల్లికార్జున మరియు కల్లూరు డిజిటల్ సహాయకులు డి.సునీల్‌కుమార్ ఇవ్వడంజరిగినది. ఈ కార్యక్రమంలో ఈ శిక్షణా కార్యక్రమం ఎంఓటీలుగా శ్రీనివాస్ వ్యవహరించారు వివిధశాఖల అధికారులు మాట్లాడుతూ వారి శాఖల యొక్క పని తీరును క్షుణ్ణంగా వివరించారు. పంచాయతీ అభివృద్ధి సూచకలో



తాము కూడా భాగస్వామ్యులు అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, తాసిల్దార్ రామయ్య, సిడిపిఓ, డిప్యూటీ ఎంపీడీవో ఉమామహే శ్వరరావు అధ్యక్షతన జరిగింది.

## ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన బొజ్జల రిషిత రెడ్డి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నెల్లూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యే వెమిరెడ్డి ప్రసాంతి రెడ్డిపై చేసిన అవమానకర వ్యాఖ్యలను బొజ్జల రిషితారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆమె మాట్లాడుతూ వైసీపీ నేతలకు అసలు మహిళలపై ఎలాంటి గౌరవం లేదని రాష్ట్రంలో ఇప్పటికీ వైసీపీ నేతలు మహిళలపై మాటలతో దాడులు చేస్తున్నారని ప్రజలు దీనిని విశ్వసించరని తెలిపారు. మహిళలు పట్ల వైసీపీకి ఎప్పుడూ గౌరవం ఉండదు. ఇంతటి స్థాయిలో కూడా వైఎస్ జగన్ తన తల్లి, సోదరి పట్ల సక్రమ గౌరవం చూపలేకపోయారన్నారు. ఆసెంబ్లీ సమావేశాల్లోనూ వైసీపీ నేతలు నారా భువనేశ్వరిపై తీవ్ర అవమానకర వ్యాఖ్యలు చేసిన సందర్భం అందరికీ గుర్తుందని ఆమె తెలిపారు. వైసీపీ పాలనలో మహిళలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు, గత పాలనలో రాష్ట్రంలో మహిళలపై నేరాలు గణనీయంగా పెరిగాయి. మహిళా సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు అమలు కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనిస్తూ మహిళా రక్షణకు గౌరవానికి ప్రాధాన్యత ఇస్తున్నారని బొజ్జల రిషితా రెడ్డి తెలిపారు.

వైసిపి యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా

# బి. కె. రూపేష్ రెడ్డి నియామకం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ వై సి పి యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా బి. కె. రూపేష్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం వై సి పి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైసిపి జిల్లా యువజన విభాగం కమిటీ రూపేష్ రెడ్డిని ఎంపిక చేసింది. ఈ సందర్భంగా మంగళవారం రూపేష్ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వై సిపి పార్టీ కోసం తాను చేసిన కష్టాన్ని గుర్తించి తనకు అవకాశం కల్పించడం పట్ల పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, చిత్తూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఎంసి విజయానంద రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు కల్పించిన అవకాశంను సద్వినియోగం చేసుకుంటానని పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు పార్టీ గెలుపునకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## వైకాపా బీసీ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా జీవికే రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ మెంబర్‌గా శ్రీకాళహస్తి పట్టణంకు చెందిన బీసీ సంక్షేమ సంఘం టౌన్ ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ రెడ్డి నియామకం జరిగింది అని తెలిపారు. రాష్ట్ర వైయస్సార్ పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామి వెంకటేశ్వర్లు, వైయస్సార్ పార్టీ నాయకులు రాజారెడ్డి. బషీర్. ఇలియాస్ తదితరులు సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జి విజయకుమార్ రెడ్డి పార్టీలో మరిన్ని పదవులు అలంకరించాలని కోరారు.

## శ్రీకాళహస్తి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయం తి ఘనంగా జరుపు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు. కమిటీ మెంబర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు.

## వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు తాగదు

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** వైయస్సార్ పార్టీ నెల్లూరు జిల్లా వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ ఒక మహిళా ఎమ్మెల్యేపై జుగుప్సాకరంగా మాట్లాడడం తగదని, ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేసే వారు మానవజాతికి అవమానకరమని ఆయన అన్నారు. మన భారతీయ సంస్కృతిలో స్త్రీలను దేవతలుగా ఆరాధించే దేశం మనది అని, అలాంటి దేశంలో పుట్టి మహిళలను ఇలా అవమానించడాన్ని ఏమాత్రం సహించలేమని స్పష్టం చేశారు. అసెంబ్లీ లాంటి పవిత్ర వేదికను బూతుల వేదికగా మార్చిన వైసీపీ నేతలకు ప్రజలు ఇప్పటికే తగిన బుద్ధి చెప్పారు అని. తరచుగా వైసీపీ నేతలు మహిళలను అవమానించడం అలవాటుగా పెట్టుకున్నారని ఇది వారి సంస్కారానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. గతంలో మాదిరి కూటమి ప్రభుత్వంలో కూడా ఇష్టానుసారంగా మహిళలపై అసభ్యంగా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మహిళలు పట్ల చిన్నచూపుతో అవమానించే వైసీపీ వక్ర బుద్ధిని ప్రజలు ముక్త కంఠంతో ఖండించాలన్నారు.

# వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు తగవు

**ప్రసన్న కుమార్ రెడ్డి పై జగన్ చర్యలు తీసుకోకపోవడం మహిళలను అవమానించడమే**
**మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం మేజర్ న్యూస్** మహిళలను గౌరవించడం సామాజిక బాధ్యత, సంస్కారం, సభ్యత.మహిళలను ఆడబిడ్డలుగా భావించే సంస్కృతి మనది. గౌరవప్రదంగా జీవించే హక్కు పౌరులందరికీ మన రాజ్యాంగం కల్పించింది. వ్యక్తి గౌరవాన్ని కాపాడడం ప్రజాస్వామ్య కర్తవ్యం.కానీ వైసీపీ నేతలు హేయమైన వ్యాఖ్యలతో, అసభ్య పదజాలంతో మహిళలను రోజుకో విధంగా అవమానిస్తున్నారు అని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.మహిళలు పిశాచులు, సంకరజాతి అని సజ్జల రామకృష్ణారెడ్డి... రాష్ట్రంలోని మహిళలు వేశ్యలంటూ వైసీపీ ఉగ్రవాదులు నిస్సిగ్గుగా, అత్యంత అవమానకరంగా మాట్లాడుతున్న జగన్ రెడ్డి ఏ రోజూ ఖండించకుండా, స్పందించ కుండా ఇంకా ప్రోత్సహించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రకాశం జిల్లా పొదిలిలో జగన్ పర్యటన సందర్భంగా శాంతి యుతంగా నిరసన చేస్తున్న మహిళలపై బీరు బాటిల్స్ తో దాడి చేయించాడు.ఇప్పుడు సొంత పార్టీ నేతతో మహిళా ఎమ్మెల్యేపై విష ప్రచారానికి తెరలేపారు.మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట అని ఆయన అన్నారు.మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అశ్లీల పదజాలాన్ని ఖండించలేదు అంటే జగన్ రెడ్డి మహిళలను అవమానించడమే...మహిళలు అంటే జగన్ రెడ్డికి గౌరవం లేదు.ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నీ కుటుంబసభ్యులు స్వాగతిస్తారా? జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.మహిళలను చులకనగా చూడటం, వారిపై తప్పుడు ప్రచారం చేయడం వంటి సమాజంలో మహిళల గౌరవాన్ని దెబ్బ తీసే కుట్ర.మహిళలను కించపరిచే, అడుగడుగునా అవమానపరిచే నీచ సంస్కృతిని పెంచి పోషిస్తున్నది నిస్సందేహంగా జగన్ రెడ్డే.సొంత చెల్లెలు చీర కట్టుకోవడంపైనా మాజీ సీఎం జగన్ అండ్ కో విమర్శలు చేశారు.ఆడవాళ్లు ఎందుకు పనికి రారు అన్న విధంగా మేం గాజులు తొడుక్కొని కూర్చో లేదని వైసీపీ నేత జక్కంపూడి రాజా మాట్లాడుతాడు.చీర గాజులు పంపిస్తానంటూ మాజీ మంత్రి రోజా మహిళ అయి ఉండి మహిళలను తక్కువ చేసి మాట్లాడుతారు.ఓ టివి డిబెట్ లో పంచుమర్తి అనురాధను ఆడదానివని కూడా చూడను అంటారు, చూస్తుంటే మీ వైసిపి యొక్క పార్టీ సిద్ధాంతాలు ఆడవారిని కించపరచడం అవహేళన చేయడం, అమర్యాదగా మాట్లాడటం మీ యొక్క పార్టీ విధి విధానాలు సిద్ధాంతాలుగా ఉన్నాయని ఆయన అన్న అన్నారు.కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన జగన్ రెడ్డికి మహిళల త్యాగాలు, గొప్పతనం గురించి ఏం తెలుస్తుంది? మహిళల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా మహిళలను వేశ్యలతో పోలుస్తూ, అమరావతిని వేశ్యల రాజధాని అంటూ వైసీపీ ప్రేరేపిత సైకోలు నీచాతినీచంగా మాట్లాడిన జగన్ రెడ్డి ఖండించకుండా నిస్సిగ్గుగా వారికి మద్దతు పలికారు.జగన్ రెడ్డి అండతోనే ప్రసన్నకుమార్ రెడ్డి లాంటి వ్యక్తులు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు.నిత్యం ఏదో ఒక విధంగా రాష్ట్రంలో అలజడులు సృష్టించి, వారే దాడులు చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు అని పెట్టుబడులు రాకుండా చేసి రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించటమే వైసీపీ కుట్ర.కూటమి ప్రభుత్వం ఇటువంటి క్రూర మృగాలపై కఠిన చర్యలు తీసుకుంటుంది...వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జగన్ రెడ్డి బేషరతుగా మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. మహిళల ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది.మహిళాలోకాన్ని కించపరిచే వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు అన్నారు.

# డెంగు నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్**



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** డెంగ్యూ జ్వరాలు రాకుండా నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జరిగిన ఆశా కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై డెంగు నివారణ మాస ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని సందర్శించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ హాజరై ప్రజల్లో జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అలాగే ప్రతి వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో వైద్య అధికారి షమామ్, సబ్ యూనిట్ అధికారులు భాను ప్రకాష్ మోహన్ బాబు,, పర్యవేక్షక సిబ్బంది గంగాదేవి, తిరుమలయ్య, శ్రీనివాసులు రెడ్డి, పద్మజ, ఆశా కార్యకర్తలు స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు



**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే గత ప్రభుత్వం కంటే రెట్టింపుగా అర్హులైన ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తు.. కూటమి ఏడాది పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, కడ సలహా మండలి సభ్యులు డాక్టర్ సురేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో ఐదేళ్ల కాలం వెళ్లదీసిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. పేదలందరికీ ఆర్థిక భరోసా కల్పించేందుకు పీ4ను తీసుకొచ్చారని చెప్పారు.ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్ర మంలో భాగంగా మంగళ వారం కుప్పం పట్టణ 17వ వార్డులో జరిగిన ఇంటింటి కార్యక్రమంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది. ప్రతి ఇంట్లోనూ సంక్షేమ పథకాలు అందాయని ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ సోమశేఖర్, మంజునాథ్, రాజారామ్,ఆర్ముగం, మంజు, ప్రమోద్ మరియు క్లస్టర్,యూనిట్ పోలింగ్ బూత్ ఇన్చార్జిలు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ప్రజల ఆరాధ్య దైవం డాక్టర్ వైఎస్సార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పేదలకు ప్రజా సంక్షేమ పథకాలను అందించి వారి



పక్షపాతిగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వారి ఆరాధ్య దైవంగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలిచారని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ వి హరిప్రసాద్ రెడ్డి కొనియాడారు. ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతు మురళీధర్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థి సంఘం నాయకులు కేక్ కట్ చేసి భారీ ఎత్తున బాణసంచా కాల్చి మహానేతకు నివాళులర్పించి వైయస్సార్ ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ వి హరిప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ పేద విద్యార్థులకు, నిరుద్యోగులకు మహానేత చేసిన సేవలు మరువలేనివన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీతో పాటు ఇంటికో డాక్టర్, ఇంజనీర్ ను చేసిన మహానీయుడన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు డీజే సుధీర్ కుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, కిషోర్ దాస్, పసల సదాశివ, మబ్బు నరేష్ కుమార్, ముని కుమార్, రమణ రెడ్డి, రాబర్ట్, సోమశేఖర్ రెడ్డి, నరసింహ, నారయ్య, శివకృష్ణ, చెంచయ్య, అనీల్ రెడ్డి, విజయ్, కోటి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు మరుపురాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

**పెనుమూరు, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేద ప్రజల గుండెల్లో మరపురాని మహానేతగా నేటికీ కొలువున్న నాయకుడు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పెనుమూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో భాగంగా పెనుమూరు మండలంలో వాడ వాడల వైయస్సార్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుమూరు లోని స్థానిక ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో



ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి, జడ్పిటిసి సభ్యుడు దొరస్వామి యాదవ్, మాజీ మండల కన్వీనర్ మహాసముద్రం సురేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగ జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, సర్పంచ్ నవీన్ కుమార్ రెడ్డి, రాజారెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మీపతి, మాజీ ఎంపీటీసీ గురుమూర్తి, సర్పంచ్ బాలాజీ, ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ఆవరణంలో వైసిపి నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప, మాజీ రాష్ట్ర జానపద కలల అకాడమీ చైర్మన్ కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ ఎస్ అలీమ్ భాష ఎంపీపీ భాస్కర్ రెడ్డి వైస్ చైర్మన్ కొండవీటి నాగేంద్ర మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎండి రహంతుల్లా రాయలసీమ జిల్లాల జోనల్ కార్యదర్శి పక్రుద్దీన్ షరీఫ్ కౌన్సిలర్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ ధనమల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీ ధనమల్లి గ్రామంలో మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలకు, రైతులకు, కార్మికులకు చేస్తున్న అన్యాయం గురించి తిరుపతి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వందవాసి నాగరాజు ఆ గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు, అంతేకాకుండా లేబర్ కోడ్ ను తీసుకుని వచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి, వీటితోపాటు శ్రమ దోపిడీ చేస్తూ ఉన్నాయి అని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులు కడుపులు కొడుతున్నారని ఆయన తెలిపారు, అనంతరం గ్రామాల్లో ఉన్న కష్టాలను గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు, సూళ్లూరుపేట తడ దొరవారిసత్రం మండలాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువమంది ఉన్నారు,ప్రభుత్వం గుర్తించి సూళ్లూరుపేటలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సంబంధించిన వంద పడకల ఆసుపత్రిని తక్షణమే నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, జూలై 9వ తేదీన జరుగనున్న అఖిలభారత్ సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు కె.వి మున్నెయ్య, కె.వి.పి.ఎస్ నాయకులు దమాయి ప్రభాకర్, తదితరులు ఉన్నారు.



# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్:** పీడిత ప్రజలకు అండగా, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగిన మాజీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన దిశగా కృషి చేద్దామని, పిసిసి అధ్యక్షురాలు, వైయస్సార్ ముద్దు బిడ్డ వైఎస్ షర్మిలారెడ్డి కి నాయకులు, కార్యకర్తలు అండగా నిలవాలని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్డిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహాల వద్ద ఆయన 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అలాగే వివిధ మంత్రి పదవిలో ఆయన కొనసాగారని చెప్పారు. 1975 లో యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ప్రారంభమైన



ఆయన రాజకీయ జీవితం ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తాను ఏ పదవిలో ఉన్నా , ఏ బాధ్యతలు స్వీకరించినా తాను పట్టిన కాంగ్రెస్ పార్టీ జెండా కీర్తి ప్రతిష్టలను పెంపొందించేలా పనిచేశారన్నారు. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన ప్రజా నాయకుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న నేతగా ఇప్పటికీ వైయస్సార్ నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఐరాల లోకేష్, కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షులు పివి రమేష్, గొడుగు చింత గోపి, ప్రధాన కార్యదర్శి తలారి గోపీచంద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ తవన్ కళ్యాణ్, కేకేసి నగర అధ్యక్షుడు దాసరి చిరంజీవి, మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఖరీముల్లా, ఎన్ ఎస్ వయు ఐ జిల్లా అధ్యక్షుడు శివా బాలాజీ, సీనియర్ నాయకులు వై. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండె చప్పుడు.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

**ఓజిలి,మేజర్ న్యూస్:** అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి అన్నారు.వైయస్ రాజశేఖరరెడ్డి తెలుగు ప్రజల గుండెసవ్వడి. నమ్మకానికి, విలువలకు, విశ్వసనీయతకు మారుపేరు. తెలుగు ప్రజలకు అద్భుతమైన పాలన అందించి ప్రతీ ఒక్కరి హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్న మహనీయుడు. భౌతికంగా దూరం అయినా, శాశ్వతంగా ప్రతీ తెలుగువాడి గుండెలో కొలువై ఉన్న ఆదర్శప్రాయుడు కొనియాడారు హరినాథ్ రెడ్డి.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఓజిలి లో ఘనంగా 76వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓజిలిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణా ఆధ్వర్యంలో వైకాపా నాయకులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి మాట్లాడుతూఅపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు.



బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొని యాడారు. రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి, మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా,వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు, వెంకట సుబ్బరాజు, దామోదర్ రాజు, సురేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సుబ్బానాయుడు, పిండుకూరు మధు రెడ్డి, ప్రతాపరెడ్డి, రాజా రెడ్డి, పెంచలయ్య, ప్రభాకర్ రాజు, కాకాణి రవి, సంతోష్ కుమార్ రెడ్డి, వేణు రెడ్డి, జయరాం రెడ్డి, సర్పంచ్ మహేందర్ రెడ్డి, మురుగేష్ , పోలయ్య, జడ్డ రవిచంద్ర, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం లేని అధికారులు...

**- అహంకార ధోరణతో వ్యవహరిస్తున్న వెటర్నరీ వర్సిటీ అధికారులు**
**- వర్సిటీ స్థాపనకు కృషిచేసిన వైఎస్సార్ జయంతిని పట్టించుకోకపోవడం దారుణం**
**- మహానేతను స్మరించుకోలేని దుస్థితిలో అధికారులు**
**- మహిళా వర్సిటీని చూసి మారాలంటున్న రైతులు మేధావులు**
**- వైయస్సార్ కు నివాళులర్పించిన విద్యార్థి సంఘం నేతలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మహానేత వైయస్సార్ ప్రజా పాలన అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన జయంతి రోజున వెటర్నరీ యూనివర్సిటీ అధికారులు అధికార అహంకార ధోరణితో మానవత్వాన్ని సైతం లేకుండా వ్యవహరిస్తున్నారని రైతులు, మేధావులు విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. మహానేత వైయస్సార్ రైతులకు అండగా నిలుస్తూ వారి ఆకాంక్షలను నెరవేర్చుతూ అప్పట్లో తిరుపతి కేంద్రంగా ఎస్వీ వెటర్నరీ వర్సిటీని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. రైతు బిడ్డగా, ప్రజా సంక్షేమ సారధిగా ప్రజల గుండెలలో స్థానం సంపాదించుకున్న ఆయనను అవమానించేలా వర్సిటీ అధికారులు వ్యవహరించడం బాధాకరం. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం వెటర్నరీ వర్సిటీ అధికారులు పరిపాలన భవనం ఎదుట వైయస్సార్ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయలేని దుస్థితిలో వ్యవహరించారు. యూనివర్సిటీ స్థాపించిన మహానేతను ఇంతలా అవమానించడం అధికారుల అహంకార ధోరణికి నిదర్శనమని రైతులు, మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎన్టీఆర్ కు తగిన గౌరవం ఇచ్చాం...**

తిరుపతి కేంద్రంగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంను ఎన్టీఆర్ స్థాపించారు. ప్రభుత్వం మారిన అధికారులు మారిన రాజకీయాలకు అతీతంగా వర్సిటీ వ్యవస్థాపకులకు తగిన గౌరవం ఇచ్చారు. గత వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న సమయంలో కూడా ప్రతి ఏడాది ఎన్టీఆర్ జయంతికి ఆయన విగ్రహానికి వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, అధ్యాపకులు, విద్యార్థినులు ఘనంగా నివాళులర్పించారు. కానీ ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో అందుకు విరుద్ధంగా రాజకీయాలే వర్సిటీ లక్ష్యం అంటూ అధికారులు వ్యవహరిస్తున్నారు. వర్సిటీ స్థాపనకు ఆజ్యం పోసిన మహానేత డాక్టర్ వైఎస్సార్ జయంతిని పట్టించుకున్న పాపాన పోలేదు. వర్సిటీ ఏర్పాటు చేయడంతోనే ప్రస్తుతం వీసీ, రిజిస్ట్రార్, డీన్ గా పదువుల అనుభవిస్తున్న అధికారులు సైతం తాము ఈ పదవులలో కొనసాగుతున్నామంటే కారకులు ఎవరు అనే విషయం ఆలోచించకపోవడం దారుణమని మేధావులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**వైయస్సార్ కు విద్యార్థి విభాగం నివాళి....**

వెటర్నరీ వర్సిటీ అధికారులు రాజకీయాలను నడుపుతూ అధికార అహంతో వైఎస్సార్ జయంతిని పట్టించుకోకపోవడంతో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులు నడుంబిగించారు. వర్సిటీ పరిపాలనా భవనం ఎదుటగల వైఎస్సార్ విగ్రహాని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవులు అనుభిస్తూ వర్సిటీ స్థాపనకు కృషి చేసి మహానీయుడుని మరిచిపోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. కాలమే ప్రస్తుతం అధికారులకు బుద్ది చెబుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతు మురళీధర్, జిల్లా కార్యదర్శి సదాశివ, విద్యార్థి నాయకులు నారాయణ, వంశీ, నరసింహ, బాష, చెంచయ్య, రాజేష్ పాల్గొన్నారు.

## పంటలకు డ్రోన్‌తో రసాయనాలు పిచికారి చేయాలి



**పలమనేరు మేజర్‌న్యూస్:** మండలంలోని కూర్మాయి పంచాయతీ ముడివారిపల్లిలో సూపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు అమరనాథ రెడ్డి. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో (10 లక్షల విలువైన) 80శాతం సబ్సిడీతో జై హనుమాన్ కిసాన్ గ్రూప్‌కు అందించిన డ్రోన్ నియోజకవర్గంలో మొదటిసారిగా ఆయన ప్రారంభించారు. డ్రోన్ పనితీరును పరిశీలించి దాని పనితీరును అడిగి తెలుసుకున్నారు. 10 లీటర్ల కెపాసిటీతో ఎకరాకు పది నిమిషాలలో రసాయనాలను, పురుగు మందులను ఈ డ్రోన్ పిచికారి చేయగలదని అధికారులు తెలియజేశారు. దీంతో కూలీల ఖర్చు, శ్రమ తగ్గడమే గాక రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి చేరుకొని సుపరిపాలనలో అందించిన సంక్షేమ పథకాలను త్వరలో చేపట్టనున్న అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆయన తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇన్బనాధన్, ఎంపీడీవో భాస్కర్, ఏవో సంధ్యా, డ్రాగో డ్రోన్స్ నిర్వాహకులు మురళి, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు జగదీష్ నాయుడు,పెద్దబ్బ, అమర్నాథ్ రెడ్డి, వెంకట మునిరెడ్డి, స్వతంత్ర బాబు,రాంచంద్ర, గిరి, శీను రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మహానేత వైఎస్ఆర్ 76వ జయంతి



**పలమనేరు మేజర్‌న్యూస్:** మహానేత స్వర్గీయ వైయస్సార్ 76వ జయంతి సందర్భంగా పలమనేరు అర్బన్, రూరల్ మండలానికి సంబంధించి పలమనేరు మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న వై.యస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. పలమనేరు మాజీ శాసన సభ్యులు వెంకటే గౌడ మాట్లాడుతూ వైయస్ఆర్ సామాన్య ప్రజల అవసరాలను గుండెల్లో వేసుకుని పాలన సాగించిన గొప్ప నేతగా ఎదిగారు. ఆయన ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ లాంటి పథకాలు ప్రపంచంలోనే తొలిగా అమలైన ప్రగతిశీల కార్యక్రమాలుగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ వారసత్వాన్ని గ్రామ వాలంటీర్లు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య, విద్యారంగాల్లో విస్తృతంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. రైతులకు, పేదలకు, విద్యార్థులకు, మహిళలకు ఇలా అన్ని వర్గాలకు భరోసా కల్పించే నాయకత్వం వైయస్ జగన్‌ది. భవిష్యత్తులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, వచ్చే ఎన్నికల్లో దిగ్విజయంగా గెలుపొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించాలని కోరుకుంటున్నాని వెంకటే గౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలోచెంగారెడ్డి, హేమంత్ కుమార్ రెడ్డి, ఎస్‌కేఎస్ జాఫర్, వీరభద్ర, మండి సుధా, మురళీకృష్ణ, బాలాజీ నాయుడు, రవి, కమల్, రఘునాథ్, రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, హరీష్, హేమంత్, వరలక్ష్మి, రహీంఖాన్, షబ్బీర్, హేమంత్ యాదవ్, భాస్కర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, బాబు, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, నవీన్, నరేష్, రాజారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. జూనియర్ కళాశాల నుండి గుడియాత్తం రోడ్డు వరకు భరతమాత చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించి భరతమాతకు పూజానంతరం వక్తలు ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, విద్యార్థిసంఘ పూర్వనాయకుడు ఎల్.భాస్కర్, మాజీ సైనిక ఉద్యోగుల అధ్యక్షులు పలని, మాజీ విద్యార్థి సంఘ నాయకులు శరవణ, ఉమా మహేష్, జగన్నాథం, వంశి పాల్గొన్నారు.

## కూటమి అధికారంతో రాష్ట్రంలో సుపరిపాలన

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** కూటమి అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమైందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గంగలపూడి, ఎర్రమరెడ్డిపల్లి, పాత గుంట గ్రామాల్లో పర్యటించారు. వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కూటమి పార్టీలతోనే సాధ్యమని అన్నారు. ఓటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గురించి వివరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కృష్ణ యాదవ్ నాయకులు పాపిరెడ్డి, కామేష్ యాదవ్, జగన్నాథ నాయుడు, రవీంద్ర నాథరెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది : మాజీ ఎమ్మెల్యే కిలివేటి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వంపై సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా సువర్ణ పాలన అందించిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను జరుపుకోనివ్వకుండా అడ్డుకోవడం దుర్మాగపు చర్యని సూళ్లూరుపేట మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేటలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు కేక్ కట్ చేయరాదని, అన్నదానాలు చేయరాదని ఆంక్షలు విధించడంపై వైసీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాలను అధికారపార్టీ నేతలు పోలీసులను అడ్డుపెట్టుకుని అడ్డుకోవడం హేయమైన చర్యన్నారు. మంత్రి లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ఇలాంటి దురాగతలకు పాల్పడుతున్నరాని తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ఇలాంటి చర్యలకు ప్రజలే లోకేష్‌ను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ తంబీరెడ్డి జనార్దన్ రెడ్డి, వైసీపీ పట్టణ మండల అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, ఒట్టూరు కిషోర్‌యాదవ్, నాయకులు కటకం జయరామయ్య, బైనా మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.



## రైతులను తప్పుదారి పట్టించడానికే జగన్ పర్యటన

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులను పరామర్శించడానికి వైయస్ జగన్ పర్యటనను తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ రైతు నాయకులు తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు నాయుడు , రాష్ట్ర రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచనలు మేరకు మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం మార్కెట్ ధరపై టన్నుకి రూ.4వేలు అదనంగా ఇచ్చి ఆదుకుంటున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కింది. మామిడి రైతులను తోతాపూరి మామిడి చిత్తూరు జిల్లాలో ప్రధానంగా ఉంది. అన్నమయ్య , తిరుపతి జిల్లాలో ఉంది. ఇది సుమారు 80,000 హెక్టార్లు. అంటే రెండు లక్షలు ఎకరాల్లో ఈ మామిడి పంట తోతాపూరి పండే అవకాశం ఉంది. మామిడి పంటలకు సంబంధించిన వాతావరణ ప్రకృతి పరిస్థితులను చూసినప్పుడు ప్రభుత్వం 80,000 హెక్టార్లలో రెండు లక్షలు ఎకరాలు తోతాపూరి మామిడి అక్కడ పండిస్తారని తెలిపారు. గత సంవత్సరం 2.5లక్షలు టన్నుల దిగుబడి వచ్చింది. కానీ ఈ సంవత్సరం ఉద్యానవన శాఖ గణాంకాల ప్రకారం 6.7 లక్షలు టన్నుల దిగుబడి అంచనా వేయబడింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు మద్దతు ఇవ్వడానికి అనేక చర్యలు చేపట్టింది తోతాపూరి మామిడి కిలో 12 రూపాయలకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఫ్యాక్టరీ టన్నుకి 8 వేలు రూపాయలు ఫ్యాక్టరీలు చెల్లిస్తాయి. మిగిలిన టన్నుకి 4000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుంది. ఈ ధర విధానంపై రైతులకు లాభదాయకంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 9 వతేదీ నుండి అనేక చర్యలు మొదలు పెట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జూన్ నెలలో ఫర్ ఫ్యాక్టరీ యాజమాన్లతో 40 వేల టన్నులు పల్ప్ నిల్వ ఉన్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు చిత్తూరు తిరుపతి అన్నమయ్య జిల్లాల్లో 3,08,261 టన్నులు తోతాపూరి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ ద్వారా యూనిట్లు కొనుగోలు చేశాయి. మామిడి రైతులకు మద్దతు ఇవ్వడానికి 130 కోట్లు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. కానీ జగన్మోహన్ రెడ్డి రైతులను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. వైసిపి గత ఐదేళ్ల పాలనలో రైతులు సంక్షేమ అన్ని నిర్లక్ష్యం చేసి విధ్వంసకర రాజకీయాలకు పాల్పడింది ఇప్పుడు కూడా రైతుల్లో గంత గోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తిరుపతి పార్లమెంట్ రైతు నాయకులు మండిపడ్డారు. చిత్తూరులో 27, తిరుపతిలో 6, అన్నమయ్య జిల్లాలో ఒక పల్ప్ ఫ్యాక్టరీలను క్షుణ్ణంగా పరిశీలించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మొత్తం పంట కొనుగోలుపై చర్యలు తీసుకుంటామని మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని రైతు నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరాజు, కోటేశ్వర రెడ్డి , కనపర్తి గోపీనాథ్ రెడ్డి, ప్రకాష్ నాయుడు, అవసరం సురేష్ పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

### బోడిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు పంపిణి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు చంద్రగిరిలో ఘనంగా నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బోడిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి మండలంలో వైఎస్ఆర్ విగ్రహానికి బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి పూజలు చేశారు. చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేతుల మీదుగా నిరంజన్ రెడ్డి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. బోడిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య ప్రదాత అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డిని ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన పాలన ఒక స్వర్ణయుగమని, ఆయన పాలనలో ప్రతి నిరుపేదకు లబ్ధి చేకూర్చాలని తెలిపారు. ఆయన బాటలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకుంటూ పాలన కొనసాగించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు మల్లం చంద్రమౌళి రెడ్డి, నాయకులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,అగరాల భాస్కర్ రెడ్డి, ఒంటె శివ శంకర్ రెడ్డి, అగరాల దేవారెడ్డి, మస్తాన్, పాకాల చరణ్‌కుమార్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, మల్లం వివేక్, సూరి, సిద్దిక్ బాషా, పటాన్ రహీం తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**కంద్రిగ మేజర్ న్యూస్:** మండలంలో ప్రజల ఆశా కిరణం ప్రియతమా నాయకుడు దివంగత నేత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ముమ్మరంగా జరిగాయి బి. ఎన్ కంద్రిగ నందు ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి తధానంతరం కేక్ కటింగ్ చేసి,అన్నదాన కార్యక్రమం చేసారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మణి నాయుడు గారు మాట్లాడుతూ రాజశేఖర్ గారు రాష్ట్రానికి చేసిన మంచిని ఎవరు మరిచిపోలేరు అని రాజశేఖర్ రెడ్డి సంక్షేమాకి పెట్టింది పేరు అని ఆయన వల్లే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పదం లో నడిచింది అని కొనియాడారు అనంతరం నాయుకులు మాట్లాడారు అలాగే మండల అధ్యక్షుడు మణి నాయుడు రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను గ్రామస్తులతో ఆ ప్రాంత నాయుకులతో కలిసి ఈ కార్యక్రమాని విజయం బాటన నడిపించారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రాష్ట్ర సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాధం మరియు గ్రివియన్స్ కార్యదర్శి సాయి నాయుడు, జిల్లా క్రియాశీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి రవి రెడ్డి మరియు వైస్.బాబు రెడ్డి మరియు దేవదాసు రెడ్డి అజయ్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేలో తెలుగు తమ్ముళ్లు



**కుప్పం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కుప్పం నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నాడు 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యంలో కొత్తపేట పరిధిలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించడంతోపాటు వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అలాగే సంవత్సర కాలంగా కుప్పం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ, భవిష్యత్తులో కుప్పం రూపురేఖలు మారుతుందని, ఇందు కోసం ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 13 వ వార్డు పార్టీ అధ్యక్షుడు లోకేష్,176 వ బూత్ కన్వీనర్ యన్ కే మణి, మోహన్, 175 బూత్ కన్వీనర్ కృష్ణంరాజు, భరత్, కో ఇంచార్జి వరదరాజులు, టీడీపీ నాయకులు ఆర్ముగం తదితర నాయకులు పాల్గొన్నారు.

## జీవితం మన జీవనం పై అవగాహన కార్యక్రమం




**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** జీవితం మన జీవనం మనదే అనే అంశం పై అభయ వ్యవస్థాపకులు బాలచంద్ర స్వామి మంగళవారం స్థానిక సంతపేట లోని నాగాలమ్మ గుడి వద్ద ఉన్న బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాల లో ఆడపిల్లలు సురక్షితంగా జీవించాలనే విధానంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి , డైరెక్టర్ ప్రియాతేజ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలచంద్ర స్వామి నేటి సమాజంలో పాఠశాల బాలికలు ఎలా ఉండాలో 10 అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బృందావన్ సెకండరీ పాఠశాల బాలికలు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

**- పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు.**

**ఏర్పేడు మేజర్ న్యూస్** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం ఏర్పేడు మండలం మాధవమాల పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు. రెడ్డివారి గురువారెడ్డి. పేరం ధనంజయులునాయుడు గారు పున్నారావు , బత్తల గిరి నాయుడు, మోహన్ నాయుడు. మాజీ ఎంపీపీ మురగయ్య, బాబునాయుడు, రాఘవేంద్ర, సుబ్రమణ్య ,రాచేటి సుబ్రహ్మణ్యం, గుణయాదవ్ , ప్రసాద్ నాయుడు, చంద్రారెడ్డి, రవి నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, చలపతి, గోవర్ధన్, దేవదానం, లోకనాథం ఆచారి, మునెయ్య,హంస, కృష్ణవేణి , దొరస్వామి, రామదాసు, చంద్ర, సుబ్రహ్మణ్యం ,రవినాయుడు ,గొల్లసుబ్బు యాదవ్, బాలాజీ, మణి, చంగలరాయులు, మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మాధవమాల టీడీపీ నాయకులు పాలుగున్నారు.



# ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

**మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు**

**ఓజిలి అరుంధతివాడలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ కుమార్ నాయుడు తేదేపా నేతలు**



**ఓజిలి ,మేజర్ న్యూస్** ప్రజా సంక్షేమమే సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు.మంగళవారం ఓజిలి మండల కేంద్రంలోని అరుంధతి వాడ గ్రామంలో కూటమి ఏడాది పాలన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి కడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పాలన విజయాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాగడపగడపకు తిరుగుతూ చేసిన అభివృద్ధిని, చేయబోయే అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే ఉచితంగా సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంట్లో ఎంతమందైతే పిల్లలు ఉంటారో వారందరికీ తల్లికి వందనం పథకంలో భాగంగా నగదును జమ చేయడం జరిగిందన్నారు. గత పాలకులు ఆర్థిక విధ్వంసం సృష్టించిన.ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎక్కడా కూడా రాజీ లేకుండా ప్రభుత్వం ముందుకి వెళ్తుందని వారు కొని ఆడారు. మండలంలో ఉన్న బూత్ కమిటీలు, కుటుంబ సాధికార నెంబర్లు, పంచాయితీ, మండల ప్రెసిడెంట్లు అందరి సమన్వయంతో గ్రామాలలోని ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని తెలుసుకుంటూ, ఏదైనా లోపం వల్ల పడని ఎడల వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు పోవడం జరుగుతుందన్నారు.గత వైసీపీ పరిపాలన అరాచక పరిపాలనని, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని గత పాలకులు బటన్ నొక్కుడు మోసాలతో అందరిని మోసం చేస్తే.విధ్వంసం, అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తేఅ విధ్వంసం నుండి కోలుకోవడానికి సంవత్సర కాలం పట్టిందని.విధ్వంస విధానాలను గాడిలో పెడుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మైలం జయ చంద్రారెడ్డి, దేవరపాటి వెంకయ్య, పండ్లూరు అభిలాష్ ,కార్యకర్తలు అభిమానులు మహిళలు,మ పాల్గొన్నారు.

# ప్రసన్న కుమార్‌రెడ్డి పై జగన్ రెడ్డి చర్యలు తీసుకోవాలి..

**మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం తగదు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ..**



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** కొవ్వూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి పై జగన్ రెడ్డి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పై ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం సుగుణమ్మ ఇంటిముందు పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్లకార్డులు చేతపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వాక్యాలు వైసిపి దిగజారుడుతనానికి పరాకాష్టాన్ని దుయ్యపెట్టారు. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అస్లీల పదజాలాన్ని ఖండించడానికి కూడా జగన్ రెడ్డి ముందుకు రాకపోవడం మహిళలను అవమానించడమే అన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సొంత కుటుంబ సభ్యులు స్వాగతిస్తారా అని ప్రశ్నించారు. మహిళలను కించపరిచే అడుగడుగున అవమానపరిచే నీచ సంస్కృతి జగన్ రెడ్డి పార్టీకే తగునని పేర్కొన్నారు. సొంత చెల్లెలు షర్మిల చీర కట్టుకోవడం పైన జగన్ రెడ్డి అండ్ కో విమర్శలు చేశారని గుర్తు చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వైసిపి నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ రాజకీయాలలో మహిళలు లాగే సంస్కృతి వైసిపి తోనే మొదలైందని ప్రజలు తగిన బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేసిన వారికి బుద్ధి రాలేదన్నారు. మహిళలపై నీచంగా వ్యాఖ్యలు చేసిన వైసిపి నేతలపై ఏనాడు ఆ పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. జగన్ రెడ్డి సొంత బాబాయ్ హత్య కేసులో న్యాయం చేయమని ప్రశ్నించినందుకు వైయస్ సునీత రెడ్డి పై ఆస్తిలో న్యాయబద్ధమైన వాటా అడిగినందుకు వైయస్ షర్మిలపై సోషల్ మీడియాలో అత్యంత నీచంగా పోస్టులు పెట్టించారన్నారు. వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వాక్యాలకు జగన్ రెడ్డి బేసరత్తుగా మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిశేఖర రాయల్, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్లు బాలసుబ్రమణ్యం రెడ్డి, రామ్మూర్తి రాయల్, రజక సంఘం నేత అశోక్, మేడికుర్తి విశ్వనాథ్ మహిళలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.